

KADILIMCHE VAARTHA Telugu daily

కదిలించే వార్త

తెలుగు దినపత్రిక

TV6 NATIONAL NEWS CHANNEL

సంపుటి : 10 సంచిక : 243 బుధవారం 20 మే 2026 పేజీలు 8 వెల : 05

# పరిశ్రమలకు, పెట్టుబడులకు మరింత ప్రోత్సాహం



- 18 నెలల్లో ఉత్పత్తి ప్రారంభించాలి
- రాయల్ ఎన్‌ఫీల్డ్ ప్రతినిధులతో సీఎం చంద్రబాబు
- ఏటా 9 లక్షల మోటార్‌సైకిళ్లను ఉత్పత్తి చేస్తామని ప్రతినిధుల హామీ
- ముఖ్యమంత్రి చంద్రబాబుకు బుల్లెట్ 350 నమూనా
- రూ. 2,500 కోట్ల పెట్టుబడితో ఏర్పాటు కానున్న బుల్లెట్

**అమరావతి**

ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సచివాలయంలో స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. రాయల్ ఎన్‌ఫీల్డ్ బుల్లెట్ మోటార్‌సైకిల్ తయారీ ప్రాజెక్టును 18 నెలల్లో పూర్తి చేసి, ఉత్పత్తిని ప్రారంభించాలని ఆయన నిర్దేశించారు. ఈ ప్రాజెక్టు విజయవంతంగా అమలు అయ్యేలా చూడటానికి, రాష్ట్ర ప్రభుత్వం సాధ్యమైన ప్రతి సహాయాన్ని అందించడానికి సిద్ధంగా ఉందని ఆయన కంపెనీ ప్రతినిధులకు హామీ ఇచ్చారు. ఈ సందర్భంలో రాయల్ ఎన్‌ఫీల్డ్ జజూ గోవిందరాజన్ నేతృత్వంలోని ఒక ప్రతినిధి బృందం సోమవారం సచివాలయంలో ముఖ్యమంత్రి చంద్రబాబును మర్యాదపూర్వకంగా కలిసింది. తిరుపతి జిల్లా, సత్యవేడు మండలం, రల్లకుప్పం ప్రాంతంలో రూ. 2,500 కోట్ల - మిగతా3లో



## మత్స్యకారుల సేవలో రెండో ఏడాది నిధులు

- 100 బోట్లలో ర్యాలీగా వచ్చి ప్రభుత్వానికి మత్స్యకారుల కృతజ్ఞతలు
- మత్స్యకారులకు లోకేశ్ ఆత్మీయ స్వాగతం
- మాట మీద నిలబడే తత్వం మత్స్యకారుల నుంచే నేర్చుకోవాలన్న మంత్రి

**అమరావతి**

'మత్స్యకారుల నుంచే మాట మీద నిలబడే తత్వం అందరం అలవర్చుకోవాలి' అని మంత్రి నారా లోకేశ్ పేర్కొన్నారు. 'మత్స్యకారుల సేవలో' రెండో ఏడాది నిధుల విడుదల సందర్భంగా వంద బోట్లపై వచ్చిన మత్స్యకారులు సీఎం, ప్రజా ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. మత్స్యకారులను ఇంటికి ఆహ్వానించిన మంత్రి లోకేశ్ వారితో ఆప్యాయంగా మాట్లాడి ఆత్మీయ ఆతిథ్యం అందించారు. మత్స్యకారుల నుంచే మాట మీద నిలబడే తత్వాన్ని అందరూ అలవర్చుకోవాలని రాష్ట్ర ఐటీ, విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ అన్నారు. 'మత్స్యకారుల సేవలో' కార్యక్రమం కింద రెండో ఏడాది నిధులు విడుదల చేసిన సందర్భంగా వెంకటపాలెం, తుమ్మలపాలెం, సీతానగరం, కుమ్మరపాలెంలకు చెందిన మత్స్యకారులు వంద బోట్లతో కృష్ణా నదిలో ర్యాలీ నిర్వహించి ముఖ్యమంత్రికి, ప్రజా ప్రభుత్వానికి కృతజ్ఞతలు - మిగతా3లో

## రాష్ట్రంలో వెయ్యి మినీ మార్టులు



- మార్కెట్ కంటే తక్కువ ధరకే: మంత్రి నాదెండ్ల
- ఏపీలో వెయ్యి మినీ మార్టులను ఏర్పాటు
- వెల్లడించిన మంత్రి నాదెండ్ల
- మార్కెట్ కంటే తక్కువ ధరలో ఉండేలా ఏర్పాట్లు చేస్తామని వెల్లడి
- సరఫరా వ్యవస్థలో సమన్వయం పెంపొందించడమే లక్ష్యమని స్పష్టం

## భారత్‌కు అపాచీ హెలికాప్టర్లు, ఎం777ఏ2 హోవిట్జర్లు

ప్రతిపాదనలకు అమెరికా గ్రీన్ సిగ్నల్

భారత్‌కు కీలక ఆయుధాలు, పరికరాల సరఫరాకు అమెరికా గ్రీన్ సిగ్నల్

అపాచీ సర్వీసుల డీల్ విలువ రూ.1,909 కోట్లు

హోవిట్జర్ నిర్వహణ మద్దతు అంచనా వ్యయం రూ.2,217 కోట్లు





## అభివృద్ధి జరగకపోవడానికి అసలు కారణం నక్సలిజమే

- వారి త్యాగాల వల్లే మార్చి 31 కంటే ముందే నక్సలిజాన్ని నిర్మూలించాం
- బస్తర్ నక్సల్స్ రహిత ప్రాంతంగా మారడం అందరికీ గర్వకారణం
- అభివృద్ధి జరగకపోవడానికి అసలు కారణం నక్సలిజమేనని వ్యాఖ్య

## మగవాళ్లు వేటకు వెళ్తే మహిళలు సీవీడ్ పండించాలి

డబ్బులే డబ్బులు: సీఎం చంద్రబాబు

నెల్లూరు జిల్లాలో 'మత్స్యకారుల సేవ' కార్యక్రమంలో పాల్గొన్న సీఎం చంద్రబాబు

చరిత్రలో తొలిసారిగా రూ.260 కోట్లు మత్స్యకారుల ఖాతాల్లో వేశామని వెల్లడి

1,30,796 కుటుంబాలకు ఆర్థికసాయ చేశామని స్పష్టం




**అమరావతి**

తీరం మనదే. బోటూ మనదే. వేటా మనదేనంటూ సీఎం చంద్రబాబు మత్స్యకారులకు భరోసా ఇచ్చారు. ఎవరైనా వస్తే రానిచ్చే పరిస్థితి లేదన్నారు. ఎవరి కోసమో మన జీవనోపాధి కోల్పోవడమేంటి అని ప్రశ్నించారు. నెల్లూరు జిల్లా తుమ్మలపెంట వేదికగా 'మత్స్యకారుల సేవ' కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ చరిత్రలో తొలిసారిగా 260 కోట్లు రూపాయలను మత్స్యకారుల ఖాతాల్లో వేసినట్లు తెలిపారు. మన సరిహద్దుల వరకూ ఎన్ని చేపలుంటే అన్నీ పట్టుకోవచ్చని అలానే విదేశీ మార్కెట్లకు ఉత్పత్తి, ఎగుమతి - మిగతా3లో

## భారత్‌లో తీవ్రమైన ఆర్థిక తుపాను రాబోతుంది

- శ్రామిక వర్గాన్ని నష్టపరిచి, బిలియనీర్లకు ప్రయోజనం చేకూర్చే విధంగా ఆర్థిక వ్యవస్థను రూపొందించారని విమర్శ
- పౌరులను విదేశీ ప్రయాణాలను తగ్గించుకోమని కోరుతున్న ప్రధాని, తాను మాత్రం తరచూ విదేశాలకు వెళుతున్నారు.



# రాష్ట్రంలో వెయ్యి మినీ మార్టులు



రాబోయే రోజుల్లో ఏపీలో మినీ మార్టులను ఏర్పాటు చేయనున్నట్లు మంత్రి నాదెండ్ల మనోహర్ తెలిపారు. రెండో రోజు దిల్లీ పర్యటనలో భాగంగా కేంద్ర మంత్రి ప్రహ్లాద్ జోషి, ఉన్నతాధికారులతో మంత్రి సమావేశమయ్యారు. ఏపీకి సంబంధించిన పలు కీలక అంశాలపై వారితో చర్చించారు. విశాఖ, విజయవాడలో సీబీడీసీ ప్రక్రియకు అనుమతి వచ్చిందని కేంద్ర మంత్రులతో నిర్వహించిన సమావేశం అనంతరం మంత్రి నాదెండ్ల మనోహర్ వివరించారు. మరో నెల రోజుల్లోనే సీబీడీసీకి సాంకేతికత, డేటా సేకరించుకొని ప్రారంభిస్తామని మంత్రి నాదెండ్ల స్పష్టం చేశారు. అదే విధంగా రాబోయే రోజుల్లో వెయ్యి మినీ మార్టుల ఏర్పాటుకు అధికారులు ముందుకొచ్చారని తెలియజేశారు. కంది, మినప వారే సరఫరా చేసి మార్కెట్ కంటే తక్కువ ధరలో ఉండేలా ఏర్పాట్లు చేస్తారని నాదెండ్ల పేర్కొన్నారు. మిల్లెట్స్‌నూ మినీ మార్టుల ద్వారా అందుబాటులోకి తెచ్చేలా కార్యాచరణ చేపడతామని మంత్రి నాదెండ్ల అన్నారు. నాణ్యమైన వస్తువులను తక్కువ ధరకు అందించేలా ఏర్పాట్లు చేస్తామని ధీమా వ్యక్తం చేశారు. రాష్ట్ర ఆహార, పౌరసరఫరాలు వినియోగదారుల వ్యవహారాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ రెండో రోజు ఢిల్లీ పర్యటన కొనసాగుతోంది. రాష్ట్ర ప్రజల ప్రయోజనాలే ప్రధాన ధ్యేయంగా ఈ పర్యటన సాగుతున్నట్లు తెలుస్తోంది. పౌరసరఫరాల వ్యవస్థ బలోపేతం, వినియోగదారులకు మెరుగైన సేవల అందించడంపై దృష్టి సారిస్తూ పలు కీలక ఉన్నతస్థాయి సమావేశాలను మంత్రి నిర్వహించారు. ఈ సందర్భంగా శాఖ కార్యదర్శి కన్నబాబుతో కలిసి, కేంద్ర పెట్రోలియం సహజ వాయు మంత్రిత్వ శాఖ కార్యదర్శి డా. నీరజ్ మిట్టల్, సంయుక్త కార్యదర్శి సుజాత శర్మతో సమావేశమయ్యారు.

సరఫరా వ్యవస్థలో సమన్వయంపై చర్చ: అదే విధంగా రాష్ట్రానికి సంబంధించిన పెండింగ్ అంశాలు, ప్రజలకు మరింత సమర్థవంతమైన సేవలు అందించే విధానాలు, సరఫరా వ్యవస్థలో సమన్వయం పెంపు వంటి అంశాలపై మంత్రి నాదెండ్ల విస్తృతంగా చర్చించారు. అనంతరం కేంద్ర వినియోగదారుల వ్యవహారాలు, ఆహారం ప్రజా పంపిణీ శాఖ గౌరవ కేంద్ర మంత్రివర్యులు ప్రహ్లాద్ జోషిని మర్యాదపూర్వకంగా కలిసి రాష్ట్రానికి సంబంధించిన పలు కీలక అంశాలపై చర్చించారు.

పారదర్శక సేవల సాధనే లక్ష్యం: ముఖ్యంగా పౌరసరఫరాల నిర్వహణ, వినియోగదారుల సంక్షేమ కార్యక్రమాలు, ప్రజలకు పారదర్శకమైన సేవల అందజేత, కేంద్ర–రాష్ట్ర సమన్వయంపై చర్చ జరిగినట్లు తెలిపారు. ఈ సమావేశాల సందర్భంగా రాష్ట్ర ప్రజల ప్రయోజనాల పరిరక్షణకు ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని, ప్రజలకు నాణ్యమైన సమర్థవంతమైన సేవలు అందించేందుకు అవసరమైన చర్యలను వేగవంతం చేస్తోందని మంత్రి నాదెండ్ల మనోహర్ తెలిపారు.

"రాబోయే రోజుల్లో వెయ్యి మినీ మార్టుల ఏర్పాటుకు ఎన్?సీసీఎఫ్ (నేషనల్ కోఆపరేటివ్ కన్స్యూమర్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా లిమిటెడ్) ముందుకొచ్చింది. వారి సహకారంతో రాబోయే రోజుల్లో వెయ్యి మినీ మార్టులు ఏర్పాటు చేస్తాం. కంది, మినప వారే సరఫరా చేసి మార్కెట్ కంటే తక్కువ ధరలో ఉండేలా ఏర్పాట్లు చేస్తారు. మిల్లెట్స్‌నూ మినీ మార్టుల ద్వారా అందుబాటులోకి తెచ్చేలా కార్యాచరణ చేపడతాం. నాణ్యమైన వస్తువులను తక్కువ ధరకు అందించేలా అన్ని ఏర్పాట్లును చేస్తాం". –నాదెండ్ల మనోహర్,

# 89 శాతం పచ్చదనంతో శేషాచలం అడవులు దేశంలోనే రికార్డ్...



**తిరుపతి :** 89.40 శాతం పచ్చదనంతో తిరుమల గిరులు కళకళలాడుతున్నాయి. అరణ్య సంపద పరిరక్షణలో టీటీడీ అటవీ శాఖ దేశంలోనే అగ్రగామిగా నిలిచింది. స్థానిక వృక్ష సంపద పునరుద్ధరణకు విస్తృత చర్యలు తీసుకుంటున్నారు. 576 హెక్టార్లలో స్వదేశీ మొక్కల పెంపకం చేపట్టారు. ప్రత్యేక నర్సరీల ద్వారా నాణ్యమైన మొక్కల సరఫరా చేస్తున్నారు. ఏనుగులు, చిరుతలు సహా వన్యప్రాణుల రక్షణకు చర్యలు తీసుకున్నారు. ఆలయ పూజ కైంకర్యాలలో అటవీ శాఖ పాత్ర కీలకంగా మారిందితిరుమల గిరులు పచ్చదనంతో కళకళలాడుతున్నాయి.. ఏకంగా 89.40 శాతం పచ్చదనం కనిపిస్తోంది. 1980 నుంచి టీటీడీ అటవీ శాఖ శేషాచల అరణ్య సంపదను పరిరక్షిస్తూ, పర్యావరణ సమతుల్యతను కాపాడుతోంది. కోట్లాది మంది భక్తుల ఆధ్యాత్మిక అవసరాలకు అనుగుణంగా సేవలు అందిస్తోంది. తూర్పు కనుమల్లో విస్తరించిన పవిత్ర శేషాచల పర్వత శ్రేణుల్లోని అరణ్య ప్రాంతాలను సంరక్షిస్తూ జీవ వైవిధ్య పరిరక్షణలో కీలకంగా మారింది. టీటీడీ అటవీ విభాగ పరిధిలో మొత్తం 2719 హెక్టార్ల విస్తీర్ణంలో అరణ్య ప్రాంతం ఉంటే.. తాజా ఐఎస్‌ఎఫ్ఆర్ (ఇండియా స్టేట్ ఆఫ్ ఫారెస్ట్ నివేదిక) ప్రకారం 89.40 శాతం మేర అటవీ ప్రాంతం నమోదైంది. దేశంలోనే అత్యుత్తమైన స్థానంలో నిలిచింది. దాదాపు 2431 హెక్టార్లలో అటవీ ప్రాంతాలు ఉండగా.. వాతావరణ నియంత్రణ, జీవ వైవిధ్య సంరక్షణకు దోహదపడుతున్నాయి.డిప్యూటీ కన్జర్వేటర్ ఆఫ్ ఫారెస్ట్స్ ఆధ్వర్యంలో టీటీడీ అటవీ విభాగం కొనసాగుతోంది. మొత్తం నాలుగు ఫారెస్ట్ రేంజ్‌లు తిరుమలలో రెండు, తిరుపతిలో రెండు చొప్పున ఉన్నాయి. ఇలా ప్రతి రేంజ్ ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ పర్యవేక్షణలో ఉంటుంది. అటవీ పరిరక్షణను ఫీల్డ్ స్థాయిలో డిప్యూటీ రేంజ్ ఆఫీసర్లు, ఫారెస్ట్ సెక్షన్ ఆఫీసర్లు, సిబ్బంది సమన్వయంతో చేపడుతున్నారు. 24 గంటల ఫ్లయింగ్ స్క్వాడ్ బృందాలు నిరంతరం పహారా ఉంటూ అటవీ సంపద సంరక్షణలో కీలకంగా వ్యవహరిస్తున్నారు. వీరు అక్రమ చెట్ల నరికివేత, వేట చర్యలను అరికడుతున్నారు. అటవీ అగ్నిప్రమాదాల నివారణకు ప్రత్యేక ఫైర్ లైన్లతో పాటుగా శిక్షణ పొందిన బృందాలు అగ్నిమాపక చర్యలు చేపడుతున్నాయి. ప్రతి ఏంటా 26.5 లక్షల చదరపు మీటర్ల మేర ఫైర్ లైన్లు నిర్వహిస్తున్నారు. టీటీడీ జీవ వైవిధ్య పరిరక్షణలో భాగంగా విదేశీ జాతికి చెందిన అకేషియా చెట్ల స్థానంలో స్థానిక వృక్ష సంపదను పునరుద్ధరించే కార్యక్రమాన్ని చేపట్టింది. మొత్తం 576 హెక్టార్లలో స్థానిక జాతులైన గంధం, ఎర్రచందనం, ఉసిరి, నేరేడు, రావి, మర్రి, జువ్వి, మేడి, సంపంగి, మామిడి వంటి మొక్కలను దశలవారీగా నాటుతున్నారు. ఇప్పటివరకు 22 హెక్టార్లలో పనులు పూర్తయ్యాయి. అంతేకాదు టీటీడీ పరిధిలోని నాలుగు ఫారెస్ట్ రేంజ్‌లలో ప్రత్యేక నర్సరీలను నిర్వహిస్తున్నారు. అక్కడ స్థానిక జాతుల మొక్కలు, అలంకార మొక్కలు, ఔషధ మొక్కలను పెంచుతున్నారు. ఈ నర్సరీల ద్వారా అటవీ పునరుద్ధరణ కార్యక్రమాలకు అవసరమైన నాణ్యమైన మొక్కలను సరఫరా చేస్తున్నారు.శేషాచల అటవీ ప్రాంతంలో ఎన్నో వన్యప్రాణులు నివసిస్తున్నాయి. మానవ ? వన్యప్రాణి ఘర్షణలను తగ్గించేందుకు, గాయపడిన జంతువులను రక్షించేందుకు టీటీడీ అటవీ విభాగం ప్రత్యేక చర్యలు చేపడుతోంది. వేసవి తీవ్రత దృష్టిలో ఉంచుకుని అటవీ ప్రాంతాల్లో జంతువుల దాహార్తి తీర్చేందుకు ప్రత్యేక నీటి గుంతలు ఏర్పాటు చేసి వాటిలో నీటిని నింపుతున్నారు. తిరుమలలో దర్శన క్యూ లైన్ ప్రాంగణాల్లో మూడు స్నేక్ రెస్క్యూ బృందాలను నిరంతరం అప్రమత్తంగా ఉంటారు. భక్తుల భద్రతను దృష్టిలో ఉంచుకుని ప్రమాదకరమైన చెట్లను గుర్తించి తొలగించడం, గాలివానల కారణంగా పడిపోయిన చెట్లను తొలగించడం, రహదారుల పక్కన చెట్ల కొమ్మలను క్రమం తప్పకుండా తొలగిస్తున్నారరు.తిరుమల, టీటీడీ ఆలయ అవసరాల కోసం అవసరమైన శ్రీగంధం చెక్కలు, వంట చెరుకు, దర్భ గడ్డి, ఇతర పూజా సామగ్రిని టీటీడీ ఫారెస్ట్ విభాగం సమకూరుస్తోంది. తిరుమల, తిరుపతిలోని రహదారి డివైడర్లు, ఉద్యానవనాలు, పచ్చదన అభివృద్ధి కార్యక్రమాలను కూడా నిర్వహిస్తోంది. మొత్తం 24 కిలోమీటర్ల మేర రహదారి డివైడర్లు, 25 ఉద్యానవనాలను సంరక్షిస్తోంది. వీటితో పాటుగా అరుదైన, ఔషధ గుణాలు ఉన్న వృక్ష జాతుల పరిరక్షణపై ప్రత్యేకంగా ఫోకస్ పెట్టారు.ఆయుర్వేద ఔషధాల తయారీకి అవసరమైన ముడి పదార్థాలను కూడా సరఫరా చేస్తున్నారు. ప్రస్తుతం పవిత్ర వనం, దివ్య ఔషధ వనం, పలమనేరు టింబర్ ప్లాంటేషన్, వన్యప్రాణి ఘర్షణల నివారణకు వైల్డ్‌లైఫ్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఇండియా భాగస్వామ్యం.. కొండల పచ్చదనం పెంపు వంటి పలు కీలక ప్రాజెక్టులను టీటీడీ ఫారెస్ట్ విభాగం అమలు చేస్తోంది.

# భారీగా టూ ఇయర్స్ వేడుకలు

**విజయవాడ :** ఏపీలో టీడీపీ కూటమి పాలనకు రెండేళ్లు పూర్తి కావొస్తోంది. జూన్ 12వ తేదీతో కూటమి పార్టీలు అధికార పగ్గాలు చేపట్టి రెండేళ్లు పూర్తి అయ్యి.. మూడో సంవత్సరం లోకి అడుగుపెట్టనున్నారు. ఈ నేపథ్యంలో ఏపీ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. కొత్త వితంతు పింఛన్లు మంజూరు చేయాలని నిర్ణయించింది. ఈ విషయాన్ని మంత్రి అచ్చెన్నాయుడు ప్రకటించారు. జూన్ 12వ కొత్త వితంతు పింఛన్లు జారీ చేయనున్నట్లు మంత్రి ఆదివారం ప్రకటించారు. నెలకు రూ.4 వేలు చొప్పున వీరికి అందించనున్నారు.కొత్త పింఛన్లకు సంబంధించి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. తొలుత వితంతు పింఛన్లు ఇవ్వాలని నిర్ణయించిన ఏపీ ప్రభుత్వం.. ఇందుకు ముహూర్తం ఫిక్స్ చేసింది. ఏపీలో కూటమి అధికారంలోకి వచ్చి మూడో సంవత్సరంలోకి అడుగుపెడుతున్న సందర్భంగా జూన్ 12న వితంతు పింఛన్లు మంజూరు చేయాలని నిర్ణయించింది. ఈ విషయాన్ని ఏపీ వ్యవసాయశాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు తెలిపారు. శ్రీకాకుళం జిల్లా నిమ్మాడ క్యాంప్ కార్యాలయంలో మంత్రి అచ్చెన్నాయుడు ఆదివారం ప్రజాదర్బార్ నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రజల నుంచి అర్జీలు స్వీకరించారు. అనంతరం మాట్లాడిన అచ్చెన్నాయుడు.. కూటమి ప్రభుత్వం ఏర్పడి రెండు సంవత్సరాలు పూర్తి కానున్న నేపథ్యంలో జూన్ 12 నుంచి కొత్త వితంతు పింఛన్లు మంజూరు చేయనున్నట్లు ప్రకటించారు. ఈ నేపథ్యంలో అర్హులైన వారు ఆన్‌లైన్ ద్వారా దరఖాస్తు చేసుకునేందుకు త్వరలోనే అవకాశం కల్పిస్తామని వెల్లడించారు.మరోవైపు రాష్ట్రవ్యాప్తంగా వితంతువుల పింఛన్ల కింద 1.53 లక్షల మంది వరకూ అర్హులుంటారని సెర్ప్ అంచనా వేస్తోంది. నెలకు రూ.4వేల చొప్పున లక్షా 53 వేల మందికి వితంతు పింఛన్లు అందించేందుకు సుమారుగా రూ.61 కోట్లు ఖర్చు అవుతుందని అధికారులు అంచనా వేస్తున్నారు. మరోవైపు ఏపీలో కూటమి ప్రభుత్వం వచ్చాక స్పౌజ్ పింఛన్లు అందిస్తున్న సంగతి తెలిసిందే. స్పౌజ్ కేటగిరి కింద పింఛను తీసుకుంటున్న భర్త చనిపోతే.. అతని పింఛను మరుసటి నెలలోనే అతని భార్య పేరు మీదకు మార్చుతున్నారు. ఈ కేటగిరీ కింద ఇప్పటి వరకూ రాష్ట్రవ్యాప్తంగా 2.30 లక్షల మందికి కొత్త పింఛన్లు అందించారు.అయితే పింఛను అందని భర్త చనిపోతే పరిస్థితి వేరుగా ఉంది. చనిపోయిన వ్యక్తి భార్యకు వితంతు పింఛన్ అందించటంలో జాప్యం జరుగుతోంది. ఈ నేపథ్యంలోనే జూన్ 12న అర్హులైన వితంతువులకు పింఛన్లు ఇవ్వాలని ఏపీ ప్రభుత్వం నిర్ణయించింది. వితంతువుల తర్వాత అర్హులైన దివ్యాంగులకు కొత్త పింఛన్లు అందించే ఆలోచనలో ప్రభుత్వం ఉన్నట్లు తెలిసింది. కొత్త దివ్యాంగ పింఛన్ల కోసం ఇప్పటికే చాలా మంది దరఖాస్తు చేసుకున్నారు. వీరిలో అర్హులైన వారికి పింఛన్ అందించేందుకు అధికారులు

## మగవాళ్లు వేటకు వెళ్తే మహిళలు సీవీడ్ పండించాలి

-మొదటిపేజీ తరువాయి

చేయవచ్చునన్నారు. దేశంలో రొయ్యల ఉత్పత్తిలో 80 శాతం ఏపీ నుంచే ప్రపంచానికి ఎగుమతి అవుతుందని సీఎం తెలిపారు. మత్స్యకారుల సాహసానికి సముద్రమే వేదికని సీఎం చంద్రబాబు అన్నారు. మత్స్యకారుల ఆదాయాన్ని పెంచుతామని అలానే వీరి పిల్లలకు స్కిల్స్ నేర్పిస్తామని హామీ ఇచ్చారు. ప్రభుత్వంపై సంతృప్తి ఎక్కువగా ఉన్న జిల్లా నెల్లూరు జిల్లా అని కొనియాడారు. మట్నదటిసారి నెల్లూరు జిల్లాలో 2 పంటలకు నీళ్లు ఇచ్చామని గుర్తు చేశారు. సముద్రపు నీటితో సీవీడ్ కల్చర్ చేస్తే డబ్బులే డబ్బులని, మగవాళ్లు వేటకు వెళ్తే మహిళలు సీవీడ్ పండించాలని సూచించారు. మహిళలకు ఆదాయం పెంచే మార్గాలు సూచిస్తున్నా పాటించాలని అన్నారు. మత్స్యకారుల పిల్లల జీవితాలు మెరుగుపడాలని అలానే మీ జీవితాల్లో వెలుగు నింపే బాధ్యత ఈ ప్రభుత్వానిదని వెల్లడించారు. "సముద్రంలో వేట నిలిచిపోతే పూట గడిచే పరిస్థితి లేదు. వేట నిషేధ సమయంలో రూ.20 వేలు ఆర్థిక భరోసా ఇస్తున్నాం. మత్స్యకారులు ఎన్నో రోజులు సముద్రంలోనే గడుపుతారు. తుపాను వస్తే కుటుంబసభ్యులకు సమాచారం కూడా ఇవ్వలేని పరిస్థితి. మత్స్యకారులకు ఎల్లప్పుడూ ఈ ప్రభుత్వం అండగా ఉంటుంది. సముద్రంలో చేపల వేట చాలా కష్టమైన పని. చేపల వేటకు ఎంతో ధైర్యం కావాలి. ఉవ్వెత్తున ఎగిసిపడే అలలకు సైతం ఎదురెళ్లే గుండె ధైర్యం కావాలి. జీవనోపాధి కోసం కుటుంబాలను వదిలి రోజులతరబడి వెళ్తారు."

ఫేక్ ప్రచారాలు నమ్మొద్దు: జువ్వలదిన్నెలో అత్యాధునిక షిప్పింగ్ హార్బర్ వచ్చిందని రూ.288 కోట్లలో దీని నిర్మాణం జరుగుతోందని సీఎం తెలిపారు. ఇప్పటికే 87 శాతం పనులు పూర్తయ్యాయని వెల్లడించారు. ఈ హార్బర్ మీ సొంతం ఫేక్ ప్రచారాలు నమ్మొద్దని చెప్పారు. సముద్ర సంపద ఉపయోగించుకోవాలని కోరారు. మన తీరంపై మనకే హక్కులు ఉంటాయని పొరుగు రాష్ట్రాలు రావడానికి లేదని అన్నారు. బోటు చొరబడగానే కలెక్టర్‌కు మెసేజ్ వస్తుందని అప్పుడు వెంటనే అప్రమత్తమై ఎవరినీ రానివ్వమని చెప్పారు.

200 మెకనైజ్డ్ బోట్లు శాంక్షన్‌కు సిద్ధంగా ఉన్నాయని 60 శాతం సబ్సిడీతో ఇస్తాం సీఎం వెల్లడించారు. 2014–19లో మత్స్యసంపద ఉత్పత్తి 19.18 శాతం పెరిగిందని ఆ తర్వాత వైఎస్సార్సీపీ హయాంలో 2019–24 మధ్య 4 రెట్లు పడిపోయిందని సీఎం తెలిపారు. గతేడాది 1,21,433 కుటుంబాలకు రూ.243 కోట్ల సాయం అందించామని ఇవాళ 1,30,796 మత్స్యకార కుటుంబాలకు రూ.262 కోట్ల ఆర్థికసాయం అందించామని సీఎం చంద్రబాబు వెల్లడించారు.

## పరిశ్రమలకు, పెట్టుబడులకు మరింత ప్రోత్సాహం

-మొదటిపేజీ తరువాయి

పెట్టుబడితో ఏర్పాటు కానున్న బుల్లెట్ మోటార్‌సైకిల్ తయారీ ప్లాంట్‌కు సంబంధించిన వివరాలను వారు ముఖ్యమంత్రికి వివరించారు.

### ఆధునిక సదుపాయాలు కూడా అందుబాటులో

ప్రతినిధి బృందం అందించిన వివరాల ప్రకారం ఈ ప్లాంట్ ద్వారా ఏటా 9,00,000 మోటార్‌సైకిళ్లను ఉత్పత్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నారు. అత్యాధునిక తయారీ యూనిట్‌తో పాటు ఈ ప్రాంగణంలో ప్రత్యేక టెస్టింగ్ ట్రాక్, పరిశోధన, అభివృద్ధి (=ఛఐ) కేంద్రం, వెండర్ పార్క్ వంటి అనేక ఆధునిక సదుపాయాలు కూడా అందుబాటులో ఉంటాయి. ఈ ప్రాజెక్టు ద్వారా సుమారు 15,000 మందికి ప్రత్యక్షంగా పరోక్షంగా ఉపాధి అవకాశాలు లభిస్తాయని అంచనా వేస్తున్నారు.

ముఖ్యంగా సమీప భవిష్యత్తులో  అనే ఎలక్ట్రిక్ మోడల్‌ను విడుదల చేయాలని తమ కంపెనీ యోచిస్తోందని కూడా రాయల్ ఎన్‌ఫీల్డ్ బృందం ప్రస్తావించింది. ఈ సమావేశంలో భాగంగా ప్రభుత్వం ప్రకటించిన వివిధ ప్రోత్సాహకాలు, సదుపాయాల పట్ల వారు తమ ప్రత్యేక కృతజ్ఞతలను తెలియజేశారు.

ఎన్‌ఫీల్డ్ బుల్లెట్ 350 నమూనాను అందుకున్నముఖ్యమంత్రి : ఈ భేటీ సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు రాయల్ ఎన్‌ఫీల్డ్ బుల్లెట్ 350 నమూనాను (ఎశీఎవశ్రీ) బహుమతిగా స్వీకరించారు. ఆ నమూనా వాహనాన్ని పరిశీలించారు. అనంతరం, ఆయన హెల్మెట్ ధరించి, ఓ వాహనంపై కూర్చుని, మోటార్‌సైకిళ్ల పట్ల తనకున్న ప్రత్యేక ఆసక్తిని చాటిచెప్పారు.

ఆంధ్రప్రదేశ్‌లో నూతన పారిశ్రామిక అభివృద్ధికి , ఉపాధి అవకాశాలకు ఒక కేంద్ర బిందువుగా మారడంతో పాటు, రాయల్ ఎన్‌ఫీల్డ్ బ్రాండ్‌ను మరింత బలోపేతం చేయడానికి ఈ ప్రాజెక్టు సిద్ధంగా ఉంది. ఈ చొరవ ద్వారా, రాష్ట్రంలో పరిశ్రమలకు, పెట్టుబడులకు మరింత మెరుగైన ప్రోత్సాహాన్ని అందిస్తామని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పునరుద్ఘాటించారు.

## మత్స్యకారుల సేవలో రెండో ఏడాది నిధులు

-మొదటిపేజీ తరువాయి

తెలిపారు. ఇంటికి రమ్మని ఆహ్వానం: బోట్లపై వచ్చిన మత్స్యకారులను ఇంట్లో నుంచి చూసిన మంత్రి లోకేశ్ వారికి అభివాదం చేస్తూ ఇంటికి రమ్మని ఆప్యాయంగా ఆహ్వానించారు. అంతా కలిసి ఒక్క మాట అనుకుంటే, దానిపై మత్స్యకారులు నిలబడతారని ఈ సందర్భంగా ఆయన స్పష్టం చేశారు. వైఎస్సార్సీపీ పాలనలో రాష్ట్రం ఎంత ధ్వంసమైందో అందరూ చూశారని, అయినా మత్స్యకారులు ఎన్ని కష్టాలు పడినా పిల్లలను బాగా చదివిస్తున్నారని ప్రశంసించారు. 'మత్స్యకారుల పట్టుదలే వేరు. యువగళం పాదయాత్రలో మీరు చూపించిన క్రమశిక్షణ ఎన్నటికీ మర్చిపోలేను. మాట మీదే నిలబడుతారు. మీలో ఐక్యత చాలా గొప్పగా ఉంటుంది. మీ నుంచి మేము చాలా నేర్చుకోవాలి. మత్స్యకారుల కోసం ప్రభుత్వం మెరుగైన సేవలందిస్తుంది. మీకేం కావాలన్నా ధైర్యంగా అడగొచ్చు. ఇది మన ప్రభుత్వం, ఏ సమస్య వచ్చినా మీరు ఇక్కడికి రావచ్చు. ఎలాంటి



సహాయమైనా అడగొచ్చు.'

**జువ్వలదిన్నెలో డిఫెన్స్ కంపెనీ**

పిల్లలకు మంచి ఉద్యోగ అవకాశాలు కల్పించడానికి ప్రపంచం మొత్తం తిరిగి కంపెనీలు తీసుకొస్తున్నామని లోకేశ్ తెలిపారు. ఇందులో భాగంగానే జువ్వలదిన్నెలో డిఫెన్స్ కంపెనీకి శంకుస్థాపన చేశామన్నారు. తమిళ జాలర్లు మన వైపు రాకుండా, వాళ్లకు మనకు మధ్య సర్వేలెన్స్ కోసం అటానమస్ పెట్రోలింగ్ బోటును సాగర్ డిఫెన్స్ కంపెనీ ఏర్పాటు చేయనుందని వివరించారు.

**మా ఇంటి తలుపులు ఎప్పుడూ తెరిచే ఉంటాయి**

మత్స్యకారులకు ఏ కష్టం వచ్చినా, ఏ సమస్య అయినా ఎప్పుడూ తమ ఇంటి తలుపులు తెరిచే ఉంటాయని మంత్రి హామీ ఇచ్చారు. ఇంట్లో కూర్చోబెట్టుకుని మత్స్యకారులందరితోనూ ఆప్యాయంగా మాట్లాడి ఫొటోలు దిగారు. తాము సీఎంకు కృతజ్ఞతలు చెప్పడానికి వస్తే మంత్రి లోకేశ్ తమకు ఆత్మీయ ఆతిథ్యం అందించారని మత్స్యకారులు సంతోషం వ్యక్తం చేశారు.

**మత్స్యకారుల సేవలో**

రాష్ట్రంలోని మత్స్యకారుల సంక్షేమం కోసం కూటమి ప్రభుత్వం 'మత్స్యకారుల సేవలో' పథకాన్ని ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తోంది. వేట నిషేధ సమయంలో మత్స్యకారుల కుటుంబాలకు ఆర్థిక భరోసా కల్పించేలా ఈ నిధులు అందిస్తున్నారు. తీరప్రాంత భద్రతతో పాటు సముద్ర జాలర్ల సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగిస్తోంది. డ్రోన్లు, పెట్రోలింగ్ బోట్లతో అక్రమ వేటను అరికట్టేందుకు చర్యలు చేపడుతున్నారు.డిఫెన్స్ కంపెనీకి శంకుస్థాపన చేశామన్నారు. తమిళ జాలర్లు మన వైపు రాకుండా, వాళ్లకు మనకు మధ్య సర్వేలెన్స్ కోసం అటానమస్ పెట్రోలింగ్ బోటును సాగర్ డిఫెన్స్ కంపెనీ ఏర్పాటు చేయనుందని వివరించారు.

**మా ఇంటి తలుపులు ఎప్పుడూ తెరిచే ఉంటాయి**

మత్స్యకారులకు ఏ కష్టం వచ్చినా, ఏ సమస్య అయినా ఎప్పుడూ తమ ఇంటి తలుపులు తెరిచే ఉంటాయని మంత్రి హామీ ఇచ్చారు. ఇంట్లో కూర్చోబెట్టుకుని మత్స్యకారులందరితోనూ ఆప్యాయంగా మాట్లాడి ఫొటోలు దిగారు. తాము సీఎంకు కృతజ్ఞతలు చెప్పడానికి వస్తే మంత్రి లోకేశ్ తమకు ఆత్మీయ ఆతిథ్యం అందించారని మత్స్యకారులు సంతోషం వ్యక్తం చేశారు.

**మత్స్యకారుల సేవలో**

రాష్ట్రంలోని మత్స్యకారుల సంక్షేమం కోసం కూటమి ప్రభుత్వం 'మత్స్యకారుల సేవలో' పథకాన్ని ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తోంది. వేట నిషేధ సమయంలో మత్స్యకారుల కుటుంబాలకు ఆర్థిక భరోసా కల్పించేలా ఈ నిధులు అందిస్తున్నారు. తీరప్రాంత భద్రతతో పాటు సముద్ర జాలర్ల సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగిస్తోంది. డ్రోన్లు, పెట్రోలింగ్ బోట్లతో అక్రమ వేటను అరికట్టేందుకు చర్యలు చేపడుతున్నారు.

# తూగుట్ల మధు అర్థ జ్ఞానంతో మాట్లాడడం హాస్యాస్పదం

**- ప్రతి విషయాన్ని జగన్ రెడ్డికి ముడి పెట్టడం సరికాదు**

**- పులివెందుల వైసీపీ నాయకులు మండిపాటు**



పులివెందుల కదిలించే వార్త మే 19

రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండు సంవత్సరాలు గడుస్తున్న ప్రతి విషయానికి జగన్ కి ముడి పెట్టడం టిడిపి నేతలకు అలవాటుగా మారిందని, తూగుట్ల మధు అవగాహన లేమితో అర్థ జ్ఞానంతో మాట్లాడడం హాస్యాస్పదమని పులివెందుల వైసీపీ నాయకులు మున్సిపల్ విభాగం అధ్యక్షులు కొంగనపల్లి రవి, జిల్లా బీసీ ప్రధాన కార్యదర్శి కనక గంగాధర్, పట్టణ కార్యదర్శి విజయభాస్కర్ రెడ్డి విమర్శించారు. మంగళవారం జగన్ క్యాంప్ కార్యాలయంలో ఏర్పాటు చేసినటువంటి సమావేశంలో వారు మాట్లాడుతూ తూగుట్ల మధు అర్థ జ్ఞానం తో మాట్లాడటం హాస్యాస్పదమని,కేంద్ర ప్రభుత్వం లో కీలక భాగస్వామ్యులుగా ఉంటూ అన్ని రాష్ట్రాల కంటే మన రాష్ట్రం లో పెట్రోల్ డీజిల్ ధరలు విపరీతంగా పెంచి సెస్సుల పేరు తో జేబులు నింపుకోవడం చంద్రబాబు కు సిగ్గుచేటని,ఏ మాత్రం అవగాహన లేకుండా తూగుట్ల మధు మతి భ్రమించి అర్థం పర్థం లేకుండా మాట్లాడుతూ జగన్ మోహన్ రెడ్డి పై విమర్శలు చేయడం విడ్డూరంగా ఉన్నదని,అధికారంలోకి రాగానే పెట్రోల్ డీజిల్ ధరలు తగ్గిస్తామని కల్లబొల్లి మాటలు చెప్పి అంతులేని హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిన చంద్రబాబు, లోకేష్ ఈ రోజు ఎందుకు ప్రక్క రాష్ట్రాల కంటే అధిక ధరలకు పెట్రోల్ డీజిల్ అమ్మకాలు జరుగుతున్నాయో ప్రజలకు సమాధానం చెప్పాలని,ఎక్కడ లేనివిధంగా పెట్రోల్ డీజిల్ పై అధిక వ్యాట్, రోడ్ డెవలప్మెంట్ సెస్ అంటూ సామాన్యుల పై విపరీతమైన భారం మోపడం జరుగుతోందని, సామాన్యులకు సంక్షేమం ,అభివృద్ధి లేదు ,రైతాంగానికి పెట్టుబడి సాయం , మద్దతు ధరలు లేక మన రాష్ట్రం నుంచి పక్క రాష్ట్రాలకు వలస వెళ్లే పరిస్థితి ఏర్పడిందని, కేవలం రెండేళ్లల్లో హరితాంధ్రప్రదేశ్ ను అప్పుల ఆంధ్రప్రదేశ్ గా మార్చిన ఘనత చంద్రబాబుదని, ఈ కూటమి ప్రభుత్వం నిర్వాకం వలన ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత అసంతృప్తి పెరిగింది, ఈ చంద్రబాబు ప్రభుత్వాన్ని ప్రజలే మట్టి కరిపించి కూటమి నాయకులను తరిమి కొట్టే రోజు త్వరలోనే వస్తుందని హెచ్చరించారు.

# గంగమ్మ ఆలయాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తాం...

**- అమ్మవారిని దర్శించుకున్న జిల్లా ఇన్చార్జి మంత్రి అనగాని సత్యప్రసాద్**





తిరుపతి రూరల్ కదిలించే వార్త 19 మే

తిరుపతిలో తాతయ్యగుంట గంగమ్మ ఆలయ అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం తరఫున అన్ని విధాలుగా సహాయ సహకారాలు అందిస్తామని జిల్లా ఇన్చార్జి మంత్రి, రాష్ట్ర రెవెన్యూ రిజిస్ట్రేషన్ల శాఖ మంత్రి అనగాని సత్య ప్రసాద్ చెప్పారు. మంగళవారం శ్రీ తాతయ్య గుంట గంగమ్మ అమ్మవారిని మంత్రి దర్శించుకున్నారు. అంతకు మునుపు ఆయన ఆలయం వద్దకు రాగానే ఆలయ ఛైర్మన్ నైనార్ మహేష్ యాదవ్, పాలకమండలి సభ్యులు, ఈవో జయకుమార్ పురోహితులు వేదమంత్రోచ్ఛారణల మధ్య పూర్ణకుంభముతో స్వాగతం పలికి అమ్మవారి ప్రత్యేక దర్శనం ఏర్పాట్లు చేశారు. దర్శనం అనంతరం మంత్రితోపాటు తుడా ఛైర్మన్ డాలర్స్ దివాకర్ రెడ్డి , రాష్ట్ర యాదవ కార్పొరేషన్ ఛైర్మన్ నరసింహ యాదవ్ లకు అమ్మవారి దర్శనం కల్పించి తీర్థ ప్రసాదాలను అందజేశారు. మంత్రి సత్యప్రసాద్ కు గంగమ్మ తల్లి చిత్రపటాన్ని బహుకరించారు. అనంతరం మంత్రి మీడియాతో మాట్లాడుతూ శ్రీ తాతయ్య గుంట గంగమ్మ జాతర ఉత్సవాలకు హాజరు కావాల్సి ఉండేదని, రాలేకపోవడం వల్ల ఇప్పుడు అమ్మవారిని దర్శించుకోవడం జరిగిందన్నారు. ఛైర్మన్ మహేష్ యాదవ్ నేతృత్వంలో ఆలయం అన్ని విధాలుగా అభివృద్ధి జరుగుతోందని, ఇంకా అభివృద్ధికి కావలసిన పూర్తి సహాయ సహకారాలను ప్రభుత్వము నుండి అందజేస్తామన్నారు. అమ్మవారి జాతర ఉత్సవాలను కనివిని ఎరుగని రీతిలో అంగరంగ వైభవంగా రాష్ట్ర ప్రభుత్వము సహకారంతో బాగా నిర్వహించడం జరిగిందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు పాల్గొన్నారు.

# మత్స్యకార సేవలో పథకం కింద చేపల వేట నిషేధ కాల ఉపశమనానికి రూ.20,000 చొప్పున ఆర్థిక సాయం

**- 2026-27 సంవత్సరానికి జిల్లాలోని 3,099 మంది మత్స్యకారులకు రూ.6.19 కోట్ల ఐదీ చెల్లింపులు జిల్లా ఇంచార్జి మంత్రి, రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్**

**- మత్స్యకారుల కోసం ప్రభుత్వ భరోసా జిల్లా కలెక్టర్ డా. ఎస్. వెంకటేశ్వర్**

**- తమిళనాడు సరిహద్దు గస్తీ బలోపేతం మత్స్యకారుల సంక్షేమం కోసం కఠిన చర్యలు**

**- జిల్లా ఎస్ పి ఎల్. సుబ్బారాయుడు**



తిరుపతి కలెక్టరేట్ కదిలించే వార్త 19 మే

తిరుపతిలో కలెక్టర్ కార్యాలయంలో మత్స్యకార సేవలో పథకం కింద చేపల వేట నిషేధ కాలంలో జీవనోపాధి కోల్పోయే మత్స్యకార కుటుంబాలకు రాష్ట్ర ప్రభుత్వం రూ.20,000 చొప్పున ఆర్థిక సహాయం అందిస్తోందని జిల్లా ఇంచార్జి మంత్రి, రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్ తెలిపారు. మంగళవారం మత్స్య కార భరోసా కార్యక్రమన్ని రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నెల్లూరు జిల్లా కావలి మండలం తుమ్మలపెంట గ్రామం నుండి లాంఛనంగా ప్రారంభించగా జిల్లా కలెక్టరేట్ నుండి జిల్లా ఇంచార్జి మంత్రి, రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్, జిల్లా కలెక్టర్ డా.ఎస్.వెంకటేశ్వర్, ఎస్పి ఎల్. సుబ్బారాయుడు, చంద్రగిరి, శ్రీకాళహస్తి, గూడూరు, వెంకటగిరి, సత్యవేడు ఎంఎల్ఏ లు పులివర్తి నాని, బొజ్జల సుధీర్ రెడ్డి, పాశం సునీల్ కుమార్, కురుగొండ్ల రామకృష్ణ, ఆదిమూలం, తుడా ఛైర్మన్ డాలర్ దివాకర్ రెడ్డి, తదితరులు వర్చువల్ గా పాల్గొని వీక్షించారు.ఈ కార్యక్రమంలో భాగంగా 2026-27 సంవత్సరానికి సంబంధించి తిరుపతి జిల్లాలో 3,099 మంది మత్స్యకారులకు మొత్తం రూ.6.19 కోట్లు డిబిటి ద్వారా రైతుల ఖాతాలకు నేరుగా జమ అవుతున్నాయి. మత్స్యకారులకు ప్రభుత్వం అందిస్తున్న ఆర్థిక సహాయం పొందుతున్న లబ్ధిదారులు రాష్ట్ర ప్రభుత్వానికి, ముఖ్యమంత్రికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా ఇంచార్జి మంత్రి, రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్ మాట్లాడుతూ సముద్ర మత్స్య సంపద సంరక్షణ, చేపల జాతుల అభివృద్ధి లక్ష్యంగా ప్రతి సంవత్సరం ఏప్రిల్ 15 నుండి జూన్ 14 వరకు 61 రోజులపాటు సముద్ర చేపల వేట నిషేధ కాలాన్ని అమలు చేస్తున్నట్లు తెలిపారు. ఈ కాలంలో జీవనోపాధి కోల్పోయే మత్స్యకార కుటుంబాలకు "మత్స్యకార సేవలో" పథకం ద్వారా రూ.20 వేలు ఆర్థిక సాయం అందిస్తున్నామన్నారు. ప్రస్తుతం ఎన్డీఏ కూటమి ప్రభుత్వం 2025-26 సంవత్సరం నుంచి ఒక్కో కుటుంబానికి రూ.20,000 చొప్పున ఆర్థిక సహాయం అందిస్తోందన్నారు. మోటారు లేని పడవల యజమానులు, సిబ్బందికి కూడా ఈ పథకాన్ని విస్తరించి, అర్హులైన కుటుంబాలకు నేరుగా డిబిటి ద్వారా బ్యాంకు ఖాతాల్లో నగదు జమ చేస్తున్నామని తెలిపారు. లబ్ధిదారుల ఎంపికను పారదర్శకంగా నిర్వహిస్తూ =దీఖం, +ూబొ కేంద్రాల్లో జాబితాలను ప్రదర్శించామని, ఫిర్యాదుల పరిష్కారానికి ప్రత్యేక వ్యవస్థ ఏర్పాటు చేశామన్నారు. 2026-27 సంవత్సరానికి సంబంధించి కమిషనర్ ఆఫ్ ఫిషరీస్ ఆదేశాల మేరకు ఏప్రిల్ 18న వాకాడు, సూళ్లూరుపేట, తడ మండలాల్లో బోట్లు మరియు సిబ్బంది లెక్కింపు నిర్వహించామని తెలిపారు. ఈ లెక్కింపులో 650 బోట్లు, 3453 మంది సిబ్బంది గుర్తించబడ్డారని చెప్పారు. ఈ వివరాలను నవశకం బెనిఫిషియరీ మేనేజ్మెంట్ (బీదీవీ) పోర్టల్‌లో నమోదు చేసి, +ూబొ శాఖ ద్వారా 6 దశల ధృవీకరణ అనంతరం 3,099 మంది లబ్ధిదారులను అర్హులుగా గుర్తించినట్లు తెలిపారు. విద్యుత్ వినియోగం 300 యూనిట్లకు మించడం, ప్రభుత్వ ఉద్యోగం, ఆదాయపు పన్ను చెల్లింపుదారులు, అధిక భూమి కలిగి ఉండడం, నాలుగు చక్రాల వాహనం కలిగి ఉండడం, రేషన్ కార్డు లేకపోవడం, 18 సంవత్సరాల లోపు వయస్సు, ఇప్పటికే మత్స్యకార పెన్షన్ పొందడం వంటి కారణాలతో కొంతమందిని అనర్హులుగా గుర్తించినట్లు వివరించారు. మత్స్యకారుల జీవనోపాధి మెరుగుదలకు రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తోందన్నారు. గతంలో నెట్లు, మోటార్లు, ఎరేటర్లు వంటి పరికరాలను అధిక సబ్సిడీతో అందించామని, కేవలం బియ్యం మాత్రమే అందించగా, తరువాత రూ.4 వేల ఆర్థిక సాయం ప్రారంభమై, అనంతరం రూ.10 వేలకు పెరిగిందన్నారు. ప్రస్తుతం ఎన్డీఏ ప్రభుత్వం మత్స్యకార కుటుంబాలకు రూ.20 వేల ఆర్థిక సహాయం అందిస్తోందని తెలిపారు. మత్స్యకారుల హక్కులను హరించే విధంగా ఉన్న జీవో నెం.217ను రద్దు చేసి చెరువుల హక్కులను పునరుద్ధరించామని చెప్పారు. ట్రాన్స్‌పాండర్లు, బోట్లు, నెట్లు, ఎరేటర్లు తదితర పరికరాలను సబ్సిడీపై అందిస్తున్నామని తెలిపారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ మత్స్యకారుల సంక్షేమం, అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం పెద్ద ఎత్తున చర్యలు చేపడుతోందన్నారు. మత్స్యకారుల కోసం రాష్ట్ర ప్రభుత్వం రెండో సంవత్సరం వరుసగా చేపల వేట నిషేధిత కాలానికి సంబంధించి జీవనోపాధి కోల్పోతారో, దానికి సంబంధించి రాష్ట్ర ప్రభుత్వం మత్స్యకార భరోసా కార్యక్రమం ద్వారా ప్రతి ఒక్క మత్స్యకార కుటుంబానికి 20,000 రూపాయలు నేరుగా ఖాతాల్లోకి అందించడం జరుగుతున్నదన్నారు. ఇటీవల తమిళనాడు బోట్ల అక్రమ ప్రవేశాలను అరికట్టేందుకు ఉన్నతస్థాయి సమావేశాలు నిర్వహించి, ప్రతి జిల్లాకు ఒకటి నుంచి రెండు హైస్పీడ్ బోట్లు మంజూరు చేసినట్లు తెలిపారు. 650 హార్స్ పవర్ సామర్థ్యంతో ఉన్న ఈ బోట్లను త్వరలో అందుబాటులోకి తీసుకువస్తామని చెప్పారు. బోట్ల నిర్వహణ ఖర్చులను కూడా ప్రభుత్వమే భరించేలా చర్యలు తీసుకుంటున్నట్లు వెల్లడించారు. పుడిరాయ్ సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకుంటున్నామని, అదే ప్రాంతంలో రూ.24 కోట్లతో ఫిష్ ల్యాండింగ్ సెంటర్ ఏర్పాటు కోసం టెండర్ ప్రక్రియ కొనసాగుతోందన్నారు. బడుగు, బలహీన వర్గాల్లో, అందులోనూ ముఖ్యంగా మత్స్యకార కుటుంబాలకు సంబంధించి సంక్షేమం, అభివృద్ధి కార్యక్రమాలను రాష్ట్ర ప్రభుత్వం పెద్ద ఎత్తున చేస్తోందన్నారు. మత్స్యకారులకు ఎటువంటి సమస్య వచ్చినా ప్రజాప్రతినిధులు, అధికారులతో సమీక్షించి వెంటనే పరిష్కరిస్తున్నారన్నారు. ఎక్కడా కూడా లా అండ్ ఆర్డర్ సమస్య రాకుండా సంబంధిత అధికారులతో సమన్వయం చేసుకొని పరిస్థితులను చక్కదిద్దుకుంటు న్నామన్నారు. రెండు నెలల్లో గస్తీని పెంచి, మెరైన్ పోలీసులకు కూడా సెన్సిటైజ్ చేసి, ఎట్టి పరిస్థితుల్లో తమిళనాడు నుంచి ఎటువంటి బోట్స్ వచ్చి మన మత్స్యకార సోదరులను ఇబ్బంది పెట్టకుండా కూడా చూసుకునే బాధ్యతగా జిల్లా యంత్రాంగం, జిల్లా అడ్మినిస్ట్రేషన్ కూడా పూర్తిగా చేస్తుందని తెలిపారు. జిల్లా ఎస్పీ మాట్లాడుతూ తమిళనాడు సరిహద్దు ప్రాంతాల్లో సమన్వయ సమావేశాలు నిర్వహించామని తెలిపారు. నాయుడుపేట, గూడూరు ప్రాంతాల్లో స్థానిక కమిటీలతో సమావేశాలు నిర్వహించి సమస్యలను గుర్తించామని చెప్పారు. హైస్పీడ్ బోట్ల హోల్టింగ్ కేంద్రాలను స్థానికంగా ఏర్పాటు చేసి, మెరైన్ పోలీసులు మరియు స్థానిక మత్స్యకారులతో కలిసి గస్తీ నిర్వహించనున్నట్లు తెలిపారు. చట్టవ్యతిరేకంగా ప్రవేశించే బోట్లపై కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. మత్స్యకారుల సమస్యల పరిష్కారం కోసం జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో ఇప్పటికే రెండు సమన్వయ సమావేశాలు నిర్వహించామని తెలిపారు. పక్క జిల్లాల కలెక్టర్లు, తమిళనాడు సరిహద్దు అధికారులతో కూడిన ప్రత్యేక కోఆర్డినేషన్ సమావేశాలు కూడా నిర్వహించినట్లు వెల్లడించారు. మెరైన్ పోలీసులతో పాటు స్థానిక మత్స్యకారులను అవుట్‌సోర్సింగ్ విధానంలో నియమించి, రెండు షిఫ్ట్‌ల్లో గస్తీ నిర్వహించే విధంగా ప్రణాళిక రూపొందించినట్లు వెల్లడించారు. తమిళనాడు, పాండిచ్చేరి ప్రాంతాల్లో వినియోగిస్తున్న బోట్లకు సమానంగా లేదా అంతకంటే అధిక సామర్థ్యంతో హైస్పీడ్ బోట్లను అందించాలనే ప్రతిపాదనను ప్రభుత్వానికి పంపినట్లు తెలిపారు. ఇటీవల కోస్టల్ మెరైన్ ఐజీ కూడా స్థానిక పోలీసులతో సమావేశమై పరిస్థితులను సమీక్షించినట్లు తెలిపారు.గూడూరు ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం మత్స్యకారులతో ప్రత్యేక అనుబంధం కలిగి ఉందన్నారు. తూపిలిపాలెంలో ఫిష్ ల్యాండింగ్ సెంటర్‌కు నిధులు మంజూరయ్యాయని, పూడిక తొలగింపు పనులకు త్వరలో చర్యలు చేపట్టనున్నట్లు తెలిపారు. తన నియోజకవర్గంలో 2,270 మత్స్యకార కుటుంబాలు ఉన్నాయని, రూ.4.52 కోట్లకు పైగా భరోసా నిధులు వారి ఖాతాల్లో జమ అవుతున్నాయని చెప్పారు. ఇతర రాష్ట్రాల మత్స్యకారుల అక్రమ ప్రవేశాలను అరికట్టేందుకు వాకాడులో పోర్టు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. వెంకటగిరి, శ్రీకాళహస్తి, సత్యవేడు ఎం ఎల్ ఏ లు ఈ సందర్భంగా ప్రసంగించారు. ఈ కార్యక్రమం లో హస్తకళల ఛైర్మన్ పసుపులేటి హరిప్రసాద్, రెడ్ క్రాస్ ఛైర్మన్ డా.శ్రీహరి, నాయి బ్రాహ్మణ కార్పొరేషన్ ఛైర్మన్ రుద్రకోటి సదాశివం, వన్నియకుల క్షత్రియ కార్పొరేషన్ ఛైర్మన్ సి.ఆర్.రాజన్, జాయింట్ కలెక్టర్ ఆర్. గోవిందరావు, జిల్లా రెవెన్యూ అధికారి జి.నరసింహులు, జిల్లా మత్స్యశాఖ అధికారి రాజేష్, మత్స్యకార శాఖ అధికారులు, మత్స్యకారులు, తదితరులు పాల్గొన్నారు.

## ఏపీ సచివాలయంలోని కాన్ఫరెన్స్ హాల్ నుంచి రాష్ట్ర అభివృద్ధి కార్యక్రమాలపైన సమీక్షా సమావేశం నిర్వహించి దిశా నిర్దేశం చేసిన ఆంధ్రప్రదేశ్ ల్యాండ్ అడ్మినిస్ట్రేషన్ (CCLA) మరియు రెవెన్యూ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి (స్పెషల్ సీఎస్) జి. జయలక్ష్మి

**- ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సచివాలయం నుండి 22 ఏ, భూపరిపాలనకు రిసర్వే,పట్టాదారు పాస్ బుక్, మాన్యువల్ రెవెన్యూ రికార్డుల డిజిటలైజేషన్ కు సంబందించిన తదితర అంశాలపై జిల్లా కలెక్టర్లు, జాయింట్ కలెక్టర్లు లతో వీడియో కాన్ఫిరెన్స్ నిర్వహించిన ఆంధ్రప్రదేశ్ ల్యాండ్ అడ్మినిస్ట్రేషన్ జజూూ మరియు రెవెన్యూ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి స్పెషల్ సీఎస్ జి. జయలక్ష్మి**



తిరుపతి కలెక్టరేట్ కదిలించే వార్త 19 మే

తిరుపతిలో కలెక్టరేట్ కార్యాలయంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సచివాలయం నుండి భూపరిపాలన, రెవెన్యూలకు సంబందించి 22 ఏ, వెబ్ ల్యాండ్, పట్టాదారు పాసు బుక్స్ పంపిణి, రీ సర్వే, మాన్యువల్ రెవెన్యూ రికార్డుల డిజిటలైజేషన్ తదితర అంశాలపై జిల్లా కలెక్టర్ లతో వీడియో కాన్ఫిరెన్స్ ద్వారా సమీక్షా సమావేశం ఆంధ్రప్రదేశ్ ల్యాండ్ అడ్మినిస్ట్రేషన్ (CCLA) మరియు రెవెన్యూ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి జి. జయలక్ష్మి నిర్వహించగా జిల్లా నుండి జాయింట్ కలెక్టర్ ఆర్. గోవింద రావు పాల్గొన్నారు.బుధవారం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా 22 ఏ,వెబ్ ల్యాండ్, పట్టాదారు పాసు బుక్స్ పంపిణి, రీ సర్వే, మాన్యువల్ రెవెన్యూ రికార్డుల డిజిటలైజేషన్ తదితర అంశాలపై ఆంధ్రప్రదేశ్ ల్యాండ్ అడ్మినిస్ట్రేషన్ జజూూ మరియు రెవెన్యూ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి స్పెషల్ సీఎస్ జి. జయలక్ష్మి దిశా నిర్దేశం చేసారు. ఈ వీడియో కాన్ఫిరెన్స్ లో జిల్లా రెవెన్యూ అధికారి జి. నరసింహులు. తిరుపతి, శ్రీకాళహస్తి, సూళ్లూరుపేట ఆర్ డి ఓ లు రామ్మోహన్, భానుప్రకాష్ రెడ్డి, దేవేంద్ర రెడ్డి , స్పెషల్ డిప్యూటీ కలెక్టర్. భరత్ నాయక్, రోజ్ మాండ్ , ల్యాండ్ అండ్ సర్వే అధికారి అరుణ్ కుమార్, సెక్షన్ సూపరింటెండెంట్స్, రెవెన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## వేంపల్లె గ్రామపంచాయతీ అధికారుల నిర్లక్ష్యాలకు నిండిపోయిన మురికికాలువలు.

**- ఆమ్ ఆద్మీ పార్టీ.**



వేంపల్లె కదిలించే వార్త మే 19

వేంపల్లె పట్టణ పరిధిలోని ప్రతి ఒక్క నీటి వాలుగుంత మురికి గుంతలగా మారిందని మురికి కాలువలు ఐతే మట్టి గడ్డలా మారాయని ఆమ్ ఆద్మీ పార్టీ జిల్లా కోఆర్డినేటర్ మరియు పులివెందుల నియోజకవర్గం ఇంచార్జి రహంతుల్లా అసహనం వ్యక్తం చేశారు. స్థానిక 12వ వార్డులో కాలువలు ఎన్ డి పోయి మట్టి గడ్డను తలపిస్తుందనీ దాదాపు 25 రోజులు 30 రోజుల నుంచి కాల్వ పరిశుభ్రత కోసం సిబ్బందితోపాటు పంచాయతీ కార్యదర్శులను ఎంపీడీఓ లను డీపీవో లను కూడా తెలియజేసినప్పటికీ పరిశుభ్రత చేయలేకపోవడం తాగునీటి వాలు గుంతలలో చెత్తాచెదారం పేరుకుపోయి, వాలు గుంతల లీకు కావడం ఆనీళ్లు రోడ్లమీద ప్రవహిస్తున్న కూడా పట్టించుకోకపోవడం అధికారుల నిర్లక్ష్యపు దుర్మార్గపుచర్య కాదా అంటూ రహంతుల్లా ఆవేదన వ్యక్తం చేశారు. మరోవైపు మా నాయకుడు గొప్ప అంటే మా గొప్ప అంటూ నాయకుల భజనలు ఎక్కువయ్యాయి గాని ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులను పరిష్కరించడంలో అటుకూటమిపాలకులు ఇటు వైసిపిపార్టీ నాయకులు అన్ని విధాలుగా విఫలం చెందారని, ఈ తప్పిదలను గ్రహించి తాగునిటీ వాలు గుంతలు మ్రురికి కాలువల శుభ్రపరచాలని అధికాలను డిమాండ్ చేస్తున్నాం అనీ రహమతుల్లా అన్నారు. ప్రజలు కూడా ఎన్నికల సమయంలో డబ్బులకు ప్రహవితం కాకుండా 5ఏళ్లు మనకు సేవా చేసే సేవకుడిని ఎన్నుకోవాలి కాని డబ్బులతో మన 5ఎల్లా భవిష్యత్ హక్కులను కొన్నేవాడిని కాదని ప్రజలకు రహమతుల్లా సూచించారు .ఈ కార్యక్రమంలో 12వార్డుప్రజలు మహిళ్ళతోపాటు ఆప్ మండల సభ్యులు ఎస్ ఏం డి గౌస్. తదితరులు పాలొగొన్నారు.

## తిరుపతి తాతయ్యగుంట గంగమ్మ అమ్మవారికి వైభవంగా మరు పొంగళ్ళు.



తిరుపతి కదిలించే వార్త 19 మే

తిరుపతి నగర ప్రజల ఆరాధ్య దైవమైన తాతయ్యగుంట గంగమ్మ ఆలయంలో నిర్వహించిన గంగమ్మ జాతర అనంతర మరు పొంగళ్ళు కార్యక్రమం భక్తి శ్రద్ధలతో అత్యంత వైభవంగా జరిగింది. జాతర అనంతరం ఐదు మంగళవారాల పాటు మరుపొంగళ్ళు నిర్వహించడం ఆనవాయితీగా కొనసాగుతున్న నేపథ్యంలో తొలి మంగళవారం ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా రాయలసీమ రంగస్థలి ఛైర్మన్ గుండాల గోపీనాథ్ రెడ్డి ఆధ్వర్యంలో కళాకారులు వివిధ పురాణ పురుషుల వేషధారణలతో భక్తి పరవశంగా ఊరేగింపులో పాల్గొన్నారు. నేరేళ్లమ్మ ఆలయం నుండి ప్రారంభమైన ఈ ఆధ్యాత్మిక ప్రదర్శన గంగమ్మ ఆలయం వరకు సాగి, అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక మొక్కులు చెల్లించుకున్నారు.వీరికి ఆలయ పాలకమండలి ప్రత్యేక దర్శన ఏర్పాట్లు చేసి తీర్థప్రసాదాలను అందజేశారు. అనంతరం ఆలయ ప్రాంగణంలో ప్రసాదాలు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా గుండాల గోపీనాథ్ రెడ్డి మాట్లాడుతూ, రాయలసీమ రంగస్థలి ఆధ్వర్యంలో ప్రతి సంవత్సరం గంగమ్మ జాతర అనంతరం ఐదు మంగళవారాల పాటు మరు పొంగళ్ళు నిర్వహిస్తూ, కళాకారులు సంప్రదాయ వేషధారణలతో అమ్మవారిని దర్శించుకోవడం ఆనవాయితీగా కొనసాగుతోందన్నారు.అమ్మవారి కృపాకటాక్షాలతో రాష్ట్రంలో సకాలంలో వర్షాలు కురిసి ప్రజలు సుఖసంతోషాలతో, పంటలు పుష్కలంగా పండుతూ రాష్ట్రం సుభిక్షంగా ఉండాలని ప్రార్థించారు. ఈ కార్యక్రమంలోరాయలసీమ రంగస్థలం ఛైర్మన్ గుండాల గోపీనాథ్ కార్యదర్శి కే ఎన్ రాజా సభ్యులు తొండమనాటి సుబ్రహ్మణ్యం రెడ్డి కొండే చెంగారెడ్డి రంగస్థలి నటులు చంద్రబాబు నాయుడు, సిద్దవరం వెంకటాద్రి తిరుపాల్ ఆచారి భాస్కరాచారి ముని, విజయసింహారెడ్డి, కారణాటం మురళి, వాసు, వెంకటరత్నం, చంగల్ రాయులు, నగర సంకీర్తన మండలి సభ్యులు పద్మావతి, మునినాథరెడ్డి, శ్రావణి, జయమ్మ, విగ్రహాల కళ్యాణి, సిద్ధమ్మ, వాసుదేవ రెడ్డి, కృష్ణమూర్తి రెడ్డి, మునేంద్ర రెడ్డి, మోహన్ రెడ్డి, కొట్టే సుబ్రహ్మణ్యం రెడ్డి, రాయలసీమ రంగస్థలి కళాకారులు, భక్తులు, పెద్ద సంఖ్యలో పాల్గొనరు.

# ఆర్టీసీ సేవలపై ప్రజలకు పెరుగుతున్న అసంతృప్తి

**- లింగాల -- పులివెందుల రూట్‌లో బస్సులు నిలుపుదల లేక ప్రజల ఆవేదన**




**పులివెందుల రూరల్ కదిలించే వార్త మే 19**

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ పథకాన్ని ప్రవేశపెట్టినప్పుడు రాష్ట్రవ్యాప్తంగా మహిళలు ఆనందం వ్యక్తం చేశారు. కుటుంబ ఆర్థిక భారం తగ్గించడమే లక్ష్యంగా తీసుకొచ్చిన ఈ నిర్ణయం సామాన్య ప్రజలకు కొంత ఉపశమనం కలిగించింది. అయితే, పథకం అమలు విషయంలో ఆర్టీసీ అధికారులు చూపుతున్న నిర్లక్ష్యం కారణంగా గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.ప్రత్యేకంగా వైఎస్సార్ కడప జిల్లాలోని లింగాల -- పులివెందుల రూట్‌లో ఆర్టీసీ బస్సుల వ్యవహారం పట్ల స్థానిక ప్రజలు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. నిర్ణయించిన స్టేజీల వద్ద బస్సులు ఆగకుండా నేరుగా వెళ్లిపోతున్నాయని మహిళలు, వృద్ధులు, విద్యార్థులు ఆరోపిస్తున్నారు. ఉచిత బస్సు పథకం ఉన్నా, బస్సు ఆగకపోతే ప్రయోజనం ఏమిటని ప్రజలు ప్రశ్నిస్తున్నారు.గ్రామాల వద్ద బస్సులు నిలపాలని పలుమార్లు డ్రైవర్లు, కండక్టర్లకు చెప్పినా పట్టించుకోవడం లేదని స్థానికులు వాపోతున్నారు. కొన్నిసార్లు మహిళలు చేతులు ఊపినా బస్సులు ఆగకుండా వెళ్లిపోతున్నాయని చెబుతున్నారు. దీంతో పాఠశాలలు, కళాశాలలు, ఉద్యోగాలకు వెళ్లే వారు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.ప్రజలు ఈ సమస్యపై ఆర్టీసీ అధికారులకు ఫిర్యాదులు చేసినప్పటికీ, ఎటువంటి చర్యలు తీసుకోలేదని ఆరోపణలు వినిపిస్తున్నాయి. "ఉచిత ప్రయాణం ప్రకటించడం మాత్రమే కాకుండా, సరైన సేవలు అందించడంపై కూడా ప్రభుత్వం దృష్టి పెట్టాలి" అని స్థానికులు కోరుతున్నారు.రవాణా సదుపాయాలు గ్రామీణ ప్రజల జీవన విధానంలో కీలక పాత్ర పోషిస్తాయి. ముఖ్యంగా మహిళలకు ఉచిత బస్సు పథకం అమలు సమర్థవంతంగా ఉండాలంటే, బస్సులు ప్రతి నిర్ణయిత స్టాప్ వద్ద ఆగేలా కఠిన చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందని ప్రజలు అభిప్రాయపడుతున్నారు. ఇప్పటికైనా ఆర్టీసీ ఉన్నతాధికారులు స్పందించి లింగాల -- పులివెందుల రూట్‌లో సమస్యలను పరిష్కరించాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు.

# కూటమి ప్రభుత్వ విధానాలను ప్రజాక్షేత్రంలో ఎండగడదాం

**- రానున్న మున్సిపల్ స్థానిక ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా ముందుకెళదాం**

**- ప్రతి కార్యకర్త పార్టీ సిద్ధాంతాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి**

**- జిల్లా ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డి**





**పులివెందుల కదిలించే వార్త మే 19**

ప్రజా వ్యతిరేక నిర్ణయాలను నిరంకుశత్వంతో అమలుపరుస్తున్న కూటమి ప్రభుత్వ విధానాలను ప్రజాక్షేత్రంలో ఎండగట్టాలని, పార్టీ సిద్ధాంతాలను ప్రజలలోకి తీసుకెళ్లి రానున్న మున్సిపల్ మరియు స్థానిక ఎన్నికల్లో విజయమే లక్ష్యంగా పార్టీ శ్రేణులు పనిచేయాలని జిల్లా ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డి సూచించారు. మంగళవారం పార్టీ కార్యాలయంలో ఇటీవల కాలంలో అధిష్టానం ఆలోచన మేరకు పదవులు పొందినటువంటి పార్టీ శ్రేణులు జిల్లా ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డి ని కలిసి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సందర్భంగా పార్టీ శ్రేణులను ఉద్దేశించి అవినాష్ రెడ్డి పార్టీ కార్యక్రమాలపై దిశా నిర్దేశం చేస్తూ కూటమి ప్రభుత్వం ఎన్నికల మేనిఫెస్టోలో అడ్డగోలు హామీలను ప్రకటించి అధికారం చేపట్టిన తరువాత ప్రజా సంక్షేమాన్ని మరిచి ప్రజలపై భారం పడే విధంగా ధరల పెంపు విధానాలతో ప్రజా వ్యతిరేకతను సొంతం చేసుకున్నదని అనవసరపు ఆర్భాటాలతో ముందుకు వెళుతున్న కూటమి ప్రభుత్వం త్వరలోనే తగిన మూల్యం చెల్లించుకుంటుందని వీటన్నింటినీ ప్రజల్లోకి తీసుకెళ్లాల్సిన బాధ్యత ప్రతిపక్ష పార్టీగా మనపై కలదని పార్టీ శ్రేణులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వైకాపా నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# "ప్రజా సమస్యలపై లోతైన దృష్టి -- మంచి పాలనకు కట్టుబడి పనిచేయాలని నారా లోకేష్ సూచన తిరుపతి పరిస్థితులపై డా. కొడూరు బాల సుబ్రహ్మణ్యం వివరణ"

**- ఆఫీసులో నారా లోకేష్ ని కలిసిన రాష్ట్ర అధికార ప్రతినిధి కోడూరు బాలసుబ్రమణ్యం**



**తిరుపతి కదిలించే వార్త 19 మే**

తిరుపతిలో జిల్లాతెలుగుదేశం పార్టీ జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్, ఆంధ్రప్రదేశ్ ఐటీ, విద్యాశాఖ మంత్రి శ్రీ నారా లోకేష్ . ఈ రోజు తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి డా. కొడూరు బాల సుబ్రహ్మణ్యం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా తిరుపతి ప్రాంతంలోని ప్రస్తుత రాజకీయ పరిస్థితులు, అభివృద్ధి అంశాలు, ప్రజలు ఎదుర్కొంటున్న ప్రధాన సమస్యలపై సమగ్రంగా చర్చించారు.తిరుపతిలో మారుతున్న రాజకీయ పరిణామాలు, స్థానిక ప్రజల సమస్యలు, అభివృద్ధి అవసరాలు మరియు పార్టీ పరిస్థితులపై డా. బాల సుబ్రహ్మణ్యం . లోకేష్ వివరించారు. అన్ని అంశాలను శ్రద్ధగా విన్న లోకేష్ ప్రజా సమస్యల పరిష్కారంలో మరింత చురుకుదనం, లోతైన అవగాహనతో ముందుకు సాగాలని సూచించారు.ప్రత్యేకంగా, ప్రజల సమస్యలపై క్షేత్రస్థాయిలో లోతుగా అధ్యయనం చేసి, వేగవంతమైన పరిష్కారాల ద్వారా మంచి పాలన అందించాల్సిన బాధ్యత ప్రతి నాయకుడిపై ఉందని లోకేష్ గారు స్పష్టం చేసినట్లు డా. బాల సుబ్రహ్మణ్యం తెలిపారు. ప్రజల విశ్వాసాన్ని గెలుచుకోవడం కోసం గ్రౌండ్ లెవెల్‌లో నిరంతరంగా పనిచేయాలని ఆయన సూచించినట్లు పేర్కొన్నారు.ఈ సందర్భంగా సెట్టిపల్లి సెటిల్‌మెంట్ సమస్య పరిష్కారంలో అందించిన సహకారం, తిరుపతికి పెట్టుబడులు ఆకర్షించేందుకు తీసుకుంటున్న చర్యలు, అభివృద్ధి పట్ల చూపుతున్న ప్రత్యేక దృష్టికి లోకేష్ డా. బాల సుబ్రహ్మణ్యం కృతజ్ఞతలు తెలిపారు.అదేవిధంగా, టౌన్ బ్యాంక్ ఉద్యోగుల సమస్య, జీప్ మరియు వాహన స్టాండ్స్ అసోసియేషన్‌కు సంబంధించిన సమస్యలు కూడా లోకేష్ దృష్టికి తీసుకెళ్లి, వాటి పరిష్కారానికి తగిన జోక్యం చేసుకుని మార్గదర్శకత్వం అందించాలని విజ్ఞప్తి చేశారు.లోకేష్ దూరదృష్టి నాయకత్వంలో తిరుపతిలో పార్టీకి మరింత బలం, స్పష్టమైన దిశ లభిస్తున్నదని డా. బాల సుబ్రహ్మణ్యం పేర్కొన్నారు. రెండో తరం రాజకీయ నాయకుడిగా పార్టీ సిద్ధాంతాల పట్ల తన నిబద్ధత అచంచలమని, ప్రజా సేవే తన లక్ష్యమని స్పష్టం చేశారు.

# జిల్లా పంచాయతీ వనరుల కేంద్రం నిర్మాణానికి భూమి పూజ చేసిన జిల్లా కలెక్టర్ ఏ. శ్యామ్ ప్రసాద్





**పుట్టపర్తి, కలెక్టరేట్, కదిలించే వార్త, మే 19 :**

శ్రీ సత్యసాయి జిల్లా పుట్టపర్తి మండలం కప్పలబండ పంచాయతీ పరిధిలోని విద్యుత్ సబ్‌స్టేషన్ వెనుక భాగంలో సర్వే నంబర్ 272-1ూా, 1దీలో ఏర్పాటు చేయనున్న ఖూ=జ -- జిల్లా పంచాయతీ వనరుల కేంద్రం నిర్మాణానికి గౌరవ జిల్లా కలెక్టర్ శ్రీ ఏ. శ్యామ్ ప్రసాద్ మంగళవారం భూమి పూజ నిర్వహించారు.పంచాయతీ రాజ్ శాఖ ఆధ్వర్యంలో రాష్ట్రీయ గ్రామ స్వరాజ్ అభియాన్ (=+ూూా) నిధుల ద్వారా సుమారు రూ.2 కోట్ల వ్యయంతో, 8735 చదరపు అడుగుల విస్తీర్ణంలో ఈ భవనం నిర్మించబడనుంది.భవిష్యత్తులో ఈ కేంద్రంలో జిల్లా వ్యాప్తంగా పంచాయతీ రాజ్ శాఖ ఉద్యోగులు, సర్పంచులు, వార్డు సభ్యులు మరియు ఇతర ప్రజాప్రతినిధులకు శిక్షణా కార్యక్రమాలు నిర్వహించబడనున్నాయి.గ్రామీణ పాలనలో సామర్థ్య వృద్ధి, స్థానిక సంస్థల బలోపేతం మరియు సమర్థవంతమైన పరిపాలనకు ఈ కేంద్రం కీలక వేదికగా నిలవనుందని జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు.గ్రామీణాభివృద్ధి కార్యక్రమాల అమలులో ప్రజా ప్రతినిధులు మరియు అధికారుల నైపుణ్యాలను పెంపొందించేందుకు ఖూ=జ ఎంతో ఉపయోగపడుతుందని ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి శ్రీ పల్లె రఘునాథ రెడ్డి, ఉమ్మడి అనంతపురం జిల్లా జిల్లా పరిషత్ జజుూ శ్రీమతి పి. విజయలక్ష్మి, డిప్యూటీ జజుూ మల్లికార్జున, జిల్లా పంచాయతీ రాజ్ ఇంజనీరింగ్ అధికారి మురళీ మోహన్, ఇతర అధికారులు, ప్రజాప్రతినిధులు, నాయకులు పాల్గొన్నారు.

## గండి దేవస్థానం నందు నిత్య అన్నదానం కు విరాళాలు.



గండి కదిలించే వార్త మే 19

వీరాంజనేయ స్వామి వారి దేవస్థానం గండి క్షేత్రం నందు ప్రతిరోజు నిర్వహించు స్వామివారి శాశ్వత అన్నదాన పథకమునకు వడ్డారపు రాజు (టీచర్ )వీరి ధర్మపత్ని మహాలక్ష్మమ్మ (టీచర్) వీరి కుమార్తె డాక్టర్ అంజన పేరున రూ.1,01,116 లు (అక్షరాల ఒక లక్ష ఒక వెయ్యి నూట పద హారు రూపాయలు) విరాళం ఇచ్చినట్లు కార్యనిర్వహణాధికారి పట్టణం గురు ప్రసాద్ తెలిపారు. అలాగే వీరికి ప్రత్యేక దర్శనం చేయించి స్వామివారి తీర్థ ప్రసాదాలు అందజేయడమైనదని ఆలయ ఉప కమిషనర్ మరియు కార్యనిర్వహణ అధికారి పట్టెం గురు ప్రసాద్ తెలిపారు .కార్యక్రమంలో ఆలయ చైర్మన్ కల్లూరి వెంకటస్వామి, ప్రధాన అర్చకులు కేసరి స్వామి ,ఉపప్రధాన అర్చకులు రాజా స్వామి పాల్గొన్నారు.

## ప్రజల సంక్షేమం పట్ల ఎల్లప్పుడూ కట్టుబడి ఉండే తెలుగుదేశం పార్టీ.



వేంపల్లె కదిలించే వార్త మే 19

వేంపల్లె మండలం, ముతుకూరు గ్రామానికి చెందిన మాచునూరు శ్రీనివాసులు ఫిబ్రవరి 14న కమలాపురంలో జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంలో దురదృష్టవశాత్తు మరణించడం ఎంతో బాధాకరం. కుటుంబానికి పెద్ద దిక్కుగా ఉన్న శ్రీనివాసులు మృతితో వారి కుటుంబ సభ్యులు తీవ్ర విషాదంలో మునిగిపోయారు.శ్రీనివాసులు టీడీపీ సభ్యత్వం ఉండటంతో, పార్టీ ప్రవేశపెట్టిన ప్రమాద బీమా పథకం ద్వారా కుటుంబ సభ్యులు దరఖాస్తు చేసుకున్నారు. ప్రజల సంక్షేమం పట్ల ఎల్లప్పుడూ కట్టుబడి ఉండే తెలుగుదేశం పార్టీ, ఇచ్చిన మాటకు కట్టుబడి కేవలం నెల పది రోజుల్లోనే రూ.5 లక్షల ప్రమాద బీమా మొత్తాన్ని మంజూరు చేసి బాధిత కుటుంబానికి ఆర్థిక భరోసా కల్పించింది.ఇలాంటి క్లిష్ట సమయంలో టీడీపీ కుటుంబం తమకు అండగా నిలవడం పట్ల మృతుని కుటుంబ సభ్యులు హర్షం వ్యక్తం చేస్తూ, పార్టీ నాయకత్వానికి సీఎం చంద్రబాబు కు ,నారా లోకేష్ కు పులివెందుల టీడీపీ ఇంచార్జ్ బీటెక్ రవి కివెంపల్లె టీడీపీ ఇంచార్జ్ రఘునాథరెడ్డి కి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. ప్రజల కష్టసుఖాల్లో భాగస్వామ్యం అవుతూ, ప్రతి కార్యకర్త కుటుంబానికి భరోసాగా నిలుస్తున్న తెలుగుదేశం పార్టీపై వారు ప్రత్యేకంగా అభినందనలు తెలిపారు.

## తుడా చైర్మన్ దివాకర్ రెడ్డికి 'డాక్టరేట్' ప్రధానం: ఎస్వీ కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామినేషన్స్



తిరుపతి కదిలించే వార్త 19 మే

తిరుపతిలోశ్రీ వెంకటేశ్వర విశ్వవిద్యాలయం .ఎస్వీయూ ఆర్థిక శాస్త్ర విభాగానికి చెందిన పరిశోధక విద్యార్థి,తుడా చైర్మన్ తిరుమల తిరుపతి దేవస్థానం ఎక్స్ అఫిషియో మెంబర్ తెదేపా తిరుపతి పార్లమెంట్ ప్రధాన కార్యదర్శి డా డాలర్స్ దివాకర్ రెడ్డి పిహెచ్.డి డిగ్రీ ప్రధానం చేసినట్లు వర్సిటీ కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామినేషన్స్ డా బి. రాజమాణిక్యం ఒక అధికారిక ప్రకటనలో తెలిపారు. ఆర్థిక శాస్త్ర విభాగానికి చెందిన ప్రముఖ ఆచార్యులు ప్రొఫెసర్ జి. సవరయ్య పర్యవేక్షణలో అలాగే కో-రీసెర్చ్ సూపర్వైజర్ ప్రొఫెసర్ ఆర్. సునీత మార్గదర్శ కత్వం లో డా॥డాలర్స్ దివాకర్ రెడ్డి తన పరిశోధనను పూర్తి చేశారు."కౌలు రైతుల ఆర్థిక పరిస్థితులు: చిత్తూరు జిల్లాలో ఒక కేస్ స్టడీ" (Economic Conditions of Tenant Farmers: A Case Study in Chittoor District) అనే సామాజిక ప్రాధాన్యత కలిగిన అంశంపై ఆయన సుదీర్ఘ పరిశోధన చేసి, రూపొందించిన పరిశోధన గ్రంథాన్ని విశ్వవిద్యాలయానికి సమర్పించినట్లు కంట్రోలర్ వివరించారు.పరిశోధనలో భాగంగా ఉమ్మడి చిత్తూరు జిల్లా వ్యాప్తంగా క్షేత్రస్థాయిలో సుమారు 312 మంది కౌలు రైతుల కుటుంబాల సామాజిక, ఆర్థిక పరిస్థితులను, వారు ఎదుర్కొంటున్న సవాళ్లను డా॥దివాకర్ రెడ్డి నిశితంగా విశ్లేషించారు. వ్యవసాయ రంగంలో కౌలు రైతుల పెట్టుబడులు, అప్పుల భారం, ప్రభుత్వ పథకాల లబ్ధి తదితర అంశాలను శాస్త్రీయంగా తన గ్రంథంలో పొందుపరిచారు.తన పరిశోధనా కాలంలో డా॥ డాలర్స్ దివాకర్ రెడ్డి రాసిన పలు అత్యుత్తమ పరిశోధనా పత్రాలు ప్రతిష్టాత్మక జాతీయ, అంతర్జాతీయ పరిశోధనా జర్నల్స్ లో ప్రచురితమయ్యాయి. రాజకీయ, సామాజిక పదవుల్లో తీరిక లేకుండా ఉంటూనే, సమాజానికి ఉపయోగపడే కౌలు రైతుల అంశంపై డా॥ డాలర్స్ దివాకర్ రెడ్డి డాక్టరేట్ సాధించడం పట్ల వర్సిటీలో హర్షం వ్యక్తమవుతోంది.

## రైతు పండుగ కార్యక్రమాలకు రైతాంగం రిజిస్ట్రేషన్ చేసుకోవాలి

**- పంట అధిక దిగుబడుల కోసం అమతుల్యత ఎరువులను వినియోగించుకోవాలి**






వేముల కదిలించే వార్త మే 19 మే 23వ తేదీన కడపలో నిర్వహించు రైతు పండుగ కార్యక్రమంలో పాల్గొనేందుకు రైతులు రిజిస్ట్రేషన్ చేయించుకోవాలని వ్యవసాయ శాఖ అధికారులు పేర్కొన్నారు. వేముల మండల పరిధిలోని వ్యవసాయ శాఖ ద్వారా రైతులకు రైతు పండుగ కార్యక్రమం కడపలో మేద కన్వెన్షన్ సెంటర్ నందు 23 తేదీ నిర్వహించడం జరుగుతుంది కావున రైతు సోదరులు సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించుకుని మంచి దిగుబడులు శ్రమను తగ్గించుకొని సమయాన్ని ఆదాయాన్ని పెంపొందించుకోగలరని ఈ కార్యక్రమంలో ప్రతి ఒక్కరు రిజిస్ట్రేషన్ చేసుకుని పాల్గొనాలని వ్యవసాయ శాఖ అధికారులు పేర్కొన్నారు. వేముల మండల పరిధిలో కొత్తపల్లి మరియు చాగలేరు గ్రామాలలో పత్తి పంటలో ముందస్తు వేసవిలో సాగుచేసిన రసం పీల్చుపురుగుల బెడద ఎక్కువగా ఉన్నందున రైతులు సమతుల్యత పాటించి ఎరువులు వాడి పురుగుమందుల వినియోగం తగ్గించి ఖర్చు తగ్గించుకోవాలని, తెల్ల దోమ మరియు పచ్చ దోమ నివారణకు అసిటామి ఫ్రైడ్ 0.5 గ్రామ్ ఫర్ లీటర్ లేక ప్రోఫాన్ 2 మిల్లీలీటర్ ఆఫ్ వాటర్ మరియు ఇమిడి క్లోరోఫిడ్ మందును మార్చి మార్చి పిచికారి చేసుకోవచ్చు దాంతోపాటు వేప నూనె 5ఎశ్రీపర్ లీటర్ ఆ వాటర్ కలిపి పిచికారి చేసుకోగలరు అని రైతులకు మండల వ్యవసాయ అధికారి జిపి ఓబులేసు సూచించడం జరిగినది. ఈ కార్యక్రమంలో ఏఈఓ సురేష్, వీహెచ్ఏ ఇంతియాజ్ రైతులు పాల్గొన్నారు

# చేనేత కార్మికులకు ఆర్థిక స్వావలంబన

**- : జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్**

**- : కంబదూరు మండలం తిమ్మాపురం గ్రామంలో చేనేత కార్మికులతో జిల్లా కలెక్టర్ ముఖాముఖి.. కంబదూరు తహసీల్దార్ కార్యాలయాన్ని తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్..**






**అనంతపురం, కలెక్టరేట్, కదిలించే వార్త, మే 19 :**

– చేనేత కార్మికులు ఆర్థిక స్వావలంబన సాధించేలా తగిన చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్ పేర్కొన్నారు. ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం చేనేత కార్మికులకు 200 యూనిట్ల ఉచిత విద్యుత్ అమలు చేసిన సందర్భంగా మంగళవారం కంబదూరు మండలం తిమ్మాపురం గ్రామంలోని భంభం బాబా స్వామి మందిరంలో చేనేత జౌళి శాఖ ఆధ్వర్యంలో 200 యూనిట్ల ఉచిత విద్యుత్ లబ్ధిదారులు, చేనేత కార్మికులతో జిల్లా కలెక్టర్ ముఖాముఖి కార్యక్రమం నిర్వహించారు. ఇందులో భాగంగా చేనేత కార్మికుల ఆర్థిక స్థితిగతులు, జీవన విధానాన్ని అడిగి తెలుసుకున్నారు. ముడిసరుకు ఎక్కడి నుంచి వస్తుంది, చీరలను ఎవరికి మార్కెట్ చేస్తారు, చీర మార్కెట్ ఎంత, ఒక చీర తయారు చేయడానికి ఎన్ని రోజులు పడుతుంది, ఒక వార్పుకి ఎన్ని చీరలు వస్తాయి, ముద్ర రుణం తీసుకున్నారా, ఉచిత విద్యుత్ వల్ల ఉపయోగాలు ఉన్నాయా, తదితర వివరాలను జిల్లా కలెక్టర్ ఆరా తీశారు. ప్రభుత్వం నుంచి ఆర్థిక సాయం మంజూరు చేస్తే తాము ఆదాయం పెంచుకోగలమని చేనేత కార్మికులు కోరారు.– ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం నుంచి ఆర్థిక సహాయం మంజూరు చేసేందుకు, అవసరమైన సహాయ సహకారాలు అందించేందుకు తగిన చర్యలు తీసుకోవాలని జిల్లా చేనేత జౌళి శాఖ అధికారిని ఆదేశించారు. అనంతరం మండల విద్యాశాఖ ఆధ్వర్యంలో బడి పిలుస్తోంది పోస్టర్లను జిల్లా కలెక్టర్ ఆవిష్కరించారు. ప్రభుత్వ పాఠశాలల్లో 100 శాతం ఎన్రోల్మెంట్ సాధించేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా చేనేత జౌళి శాఖ అధికారి వరప్రసాద్, చేనేత జౌళి శాఖ అభివృద్ధి అధికారి బసవరాజు, తహసిల్దార్ బాలకిషన్, ఎంఈఓ ఉమాపతి, ఉన్నత పాఠశాల హెడ్మాస్టర్ భారతి, ప్రైమరీ స్కూల్ హెచ్ఎం తిమ్మప్ప, చేనేత కార్మికులు, తదితరులు పాల్గొన్నారు.

**కంబదూరు తహసీల్దార్ కార్యాలయం తనిఖీ :**

– అనంతరం కంబదూరు మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయాన్ని జిల్లా కలెక్టర్ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కార్యాలయంలో రికార్డుల గది, ఇతర గదులను తనిఖీ చేసి పలు సూచనలు చేశారు. అనంతరం కార్యాలయం ఆవరణంలో మరుగుదొడ్లను జిల్లా కలెక్టర్ పరిశీలించారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ బాలకిషన్, డిప్యూటీ తహసిల్దార్, కార్యాలయం సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# రీసర్వే పనులను నాణ్యతగా చేపట్టాలి

**- : జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్**

**- : కంబదూరు మండలం ఓబుగానిపల్లెలో రీసర్వే పనులను తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్..**





**అనంతపురం, కలెక్టరేట్, కదిలించే వార్త, మే 19 :**

– రీసర్వే పనులను అత్యంత నాణ్యతగా చేపట్టాలని జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్ ఆదేశించారు. మంగళవారం కంబదూరు మండలం తిమ్మాపురం రెవెన్యూ గ్రామ పరిధిలో ఉన్న ఓబుగానిపల్లె గ్రామంవద్ద జరుగుతున్న రీసర్వే పనులను జిల్లా కలెక్టర్ తనిఖీ చేశారు. నాల్గవ దశ రీసర్వేలో భాగంగా గ్రామ సర్వేనెంబర్ 258/1, 246 లలో చేపడుతున్న గ్రౌండ్ ట్రూ థింగ్ పనులను జిల్లా కలెక్టర్ స్వయంగా పరిశీలించారు. ఇందులో రైతులతో మాట్లాడుతూ రీసర్వే వల్ల ఏమైనా ఉపయోగం ఉందా, హద్దులను ఎలా నిర్ణయించారు, ఏ కార్యక్రమాలు చేపట్టారు, గ్రామంలో ఎంత సర్వే పూర్తి అయ్యింది, నాణ్యత బాగుందా, సర్వే విషయం రైతులకు ఫోన్ చేసి తెలియజేస్తున్నారా, ఏవైనా సమస్యలు ఉన్నాయా, తదితర వివరాలను జిల్లా కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. రీసర్వే వల్ల ఎంతో ఉపయోగముందని, ఎన్నో ఏళ్ల నుంచి ఉన్న సరిహద్దు సమస్యలు పరిష్కారం అవుతున్నాయని రైతులు తెలిపారు.– ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రీసర్వే పక్కాగా, సక్రమంగా చేపట్టాలన్నారు. రైతులకు నోటీసులు అందించి రీసర్వే చేయాలని, ఎలాంటి లోటుపాట్లు లేకుండా రీసర్వే జరిగేలా తగిన చర్యలు తీసుకోవాలన్నారు. ఇందులో ఎలాంటి అలసత్వం ఉండరాదని, సజావుగా ఈ కార్యక్రమాన్ని చేపట్టాలని ఆదేశించారు.– నాల్గవ దశ రీసర్వే జరుగుతున్న ఓబుగానిపల్లెలో 9,944.51 ఎకరాల భూమి ఉండగా, అందులో ప్రభుత్వ భూమి 1,358.96 ఎకరాలు, పట్టా భూమి 2,939.27 ఎకరాలు, అసైన్ ల్యాండ్ 5,377 ఎకరాలు, ఇతర భూమి ఉండగా, వేగంగా రీసర్వే చేపట్టడం జరుగుతోంది. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ బాలకిషన్, రీసర్వే డిటి గణేష్ బాబు, డిఐఓఎస్ నాగరాజు, మండల సర్వేయర్ శ్రీనివాసులు, విలేజ్ సర్వేయర్లు లక్ష్మీ, సోమశేఖర్, నాగేంద్ర, విఆర్వో శ్రీలక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

# మల్బరీ తోటల సాగును ప్రోత్సహించాలి..

**- : జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్**

**- : కుందుర్పి మండలం ఎనుములదొడ్డిలో సిల్క్ సమగ్ర-2 కార్యక్రమం కింద ఏర్పాటు చేసిన మధుర సిరి చాకీ పెంపక కేంద్రాన్ని తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్..**







**అనంతపురం, కలెక్టరేట్, కదిలించే వార్త, మే 19 :–** మల్బరీ తోటల సాగును మరింత ప్రోత్సహించాలని జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్ సంబంధిత అధికారులను ఆదేశించారు. మంగళవారం కుందుర్పి మండలం ఎనుములదొడ్డిలో ఆంధ్రప్రదేశ్ పట్టు పరిశ్రమ శాఖ ఆధ్వర్యంలో సిల్క్ సమగ్ర–2 (2023–24) కార్యక్రమం కింద ఏర్పాటు చేసిన మధుర సిరి చాకీ పెంపక కేంద్రాన్ని, సెరికల్చర్ లో జరిగే కార్యక్రమాలను జిల్లా కలెక్టర్ తనిఖీ చేశారు. గ్రామంలో సి.ప్రశాంత్ వా/ఆ సి.బసవరాజుకు చెందిన చాకీ పెంపక కేంద్రంలో షెడ్డు, పరికరాల కోసం 9.75 లక్షల రూపాయల సబ్సిడీ అందించడం జరిగింది. ఈ సందర్భంగా రైతులతో జిల్లా కలెక్టర్ మాట్లాడారు. చాకీ పెంపక కేంద్రం ఏర్పాటు, శిక్షణ, ఇతర ప్రక్రియలు, సెరికల్చర్ షెడ్లు, రేరింగ్స్, మల్బరీ ప్లాంటేషన్, హార్వెస్టింగ్ ప్రక్రియ, నీటి వాడకం, ప్లాంట్ల రకాలు, స్ప్రింక్లర్ల ఉపయోగం, తదితర వివరాల గురించి జిల్లా కలెక్టర్ సమగ్రంగా అడిగి తెలుసుకున్నారు.– ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ సిల్క్ సమగ్ర కార్యక్రమం కింద లో–కాస్ట్ రేరింగ్ షెడ్లని ఏర్పాటు చేసేలా తగిన చర్యలు తీసుకోవాలని, దాని ద్వారా తక్కువ ధరతో షెడ్లను ఏర్పాటు చేసుకునే అవకాశం ఉంటుందని, ఎక్కువ మంది రైతులు షెడ్ల ఏర్పాటుకు ముందుకు వస్తారన్నారు. పట్టు పరిశ్రమ కింద మల్బరీ సాగును విస్తరించాలని, దీనిపై రైతులకు అవగాహన కల్పించాలన్నారు. చాకీ పెంపక కేంద్రం ద్వారా ఎక్కువ మంది రైతులకు శిక్షణలు అందించాలన్నారు. జిల్లాలోని ఈ ప్రాంతాన్ని హిందూపురంలా పట్టు పరిశ్రమకు పేరు వచ్చేలా అధికారులు తగిన చర్యలు తీసుకోవాలన్నారు. మల్బరీ తోటల విస్తరణకు మరియు షెడ్ల పెంపకానికి మరింత ప్రోత్సాహం అందించేందుకు అధికారులు కృషి చేయాలన్నారు.– ఈ కార్యక్రమంలో సిరికల్చర్ ఏడి రేణుక, తహసీల్దార్ ఓబులేసు, టెక్నికల్ అధికారి బసవరాజు, విఆర్వో అశోక్, విలేజ్ సిరికల్చర్ అసిస్టెంట్ తిప్పేస్వామి, టెక్నికల్ అసిస్టెంట్ అపర్ణ, వ్యవసాయ శాఖ అధికారి, ఆయా శాఖల అధికారులు, సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

## గ్రామీణ ప్రాంతాల్లో త్రాగునీటి సమస్యల పరిష్కారం కొరకు ప్రత్యేక కమాండ్ కంట్రోల్ రూమ్ ఏర్పాటు.

అనంతపురం, కలెక్టరేట్, కదిలించే వార్త, మే 19 :

అనంతపురం జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు తాగునీటి సమస్యల పరిష్కారం కోసం జిల్లా పంచాయతీ కార్యాలయం ఆధ్వర్యంలో ప్రత్యేకంగా కమాండ్ కంట్రోల్ సెంటర్ ఏర్పాటు చేయడం జరిగింది.గ్రామీణ ప్రాంతాలలో తాగునీటి సరఫరా సంబంధిత సమస్యలు ఎదురైన పక్షంలో ప్రజలు ఫోన్ ద్వారా కమాండ్ కంట్రోల్ సెంటర్‌ను సంప్రదించగలరు. ప్రజల నుంచి అందిన ఫిర్యాదులను తక్షణమే సంబంధిత అధికారులకు తెలియజేసి వేగవంతంగా పరిష్కరించేందుకు చర్యలు తీసుకోబడును. సంప్రదించాల్సిన సమయం : ఉదయం 9గాంటల నుంచి సాయంత్రం 6గాంటల వరకు సంప్రదించవలసిన ఫోన్ నంబర్ : 9550480972 ప్రజలు ఈ సేవలను వినియోగించుకొని తాగునీటి సమస్యలను తెలియజేయగలరు అని జిల్లా పంచాయతీ అధికారి ు. నాగరాజ నాయుడు తెలియచేశారు.

## -నగరాభివృద్ధికి ఒక్క నిమిషం కేటాయిద్దాం

**- "1 నిమిషం -- 4 డబ్బాలు" అవగాహన ప్రచార కార్యక్రమాన్ని - తడి, పొడి, ప్రమాదకర వ్యర్థల కేటాయించిన డబ్బాల్లో వేద్దాం**

**- చెత్త నిర్వహణకు పాటుపడుదాం.. నగరాన్ని సుందరంగా తీర్చుకుందాం**






అనంతపురం, కార్పొరేషన్, కదిలించే వార్త, మే 19 :

అనంతపురం నగరంలో సాలిడ్ వేస్ట్ మేనేజ్మెంట్ 2026 నిబంధనల మేరకు "ఒక నిమిషం – నాలుగు డబ్బాలు" అనే అంశంపై అవగాహన సదస్సు 1వ సర్కిల్ సంబంధించి సునీత నగర్ నందు మరియు 2వ సర్కిల్ సంబంధించి రహమత్ నగర్ నందు ఇంటింట అవగాహన నిర్వహించారు.ఆకుపచ్చ బుట్టలో తడి చెత్త, నీలం బుట్టలో పొడి చెత్త, ఎరుపు బుట్టలో సానిటరీ వస్తువులు మరియు నలుపు బుట్టలో ప్రత్యేక సంరక్షణ వ్యర్థాలు వేరు చేసి ఇవ్వాలని ప్రజలకు అవగాహన కల్పించారు.పై తెలిపిన విధంగా నగర ప్రజలందరూ చెత్తను విడిగా ఇవ్వాలని మున్సిపల్ హెల్త్ ఆఫీసర్ శ్రీమతి సునీత విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమానికి మున్సిపల్ హెల్త్ ఆఫీసర్ శ్రీమతి సునీత, 1వ సర్కిల్ శానిటరీ ఇన్స్పెక్టర్ గోపాల్, 2వ సర్కిల్ శానిటరీ ఇన్స్పెక్టర్ నాగరాజు, స్వచ్ఛాంధ్ర ×జుజ కో–ఆర్డినేటర్ వెంకటేష్, సంబంధిత శానిటరీ సెక్రటరీలు మరియు పారిశుద్ధ కార్మికులు హాజరు కావడం జరిగినది.

## జలధార-జలహారతి లక్ష్యాలను సకాలంలో పూర్తి చేయాలి జిల్లా కలెక్టర్ ఏ. శ్యాంప్రసాద్





పుట్టపర్తి, కలెక్టరేట్, కదిలించే వార్త, మే 19:

స్థానిక కలెక్టరేట్ లోని వీడియో కన్ఫరెన్స్ హాల్ నందు మడకశిర క్లస్టర్ నందు అగలి,అమరాపురం, గుడిబండ మరియు మడకశిర మండలాల సిబ్బంది అయినా ఇరిగేషన్ ఏఈ, లు ఎస్త్రఅతీవస్త్రం ఎపిడి లు ,ఎంపిడిఓ, ఏపిఓ లు,మరియు అందరూ ఇంజనీరింగ్ సహాయకుడు లతో సమావేశం నిర్వహించి ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 'జలధార–జలహారతి' కార్యక్రమంపై జిల్లా కలెక్టర్ మంగళవారం నాడు జిల్లా మరియు మండల అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో మండలాల ప్రగతి పై అధికారులకు దిశా నిర్దేశము చేశారు ప్రగతిలో వెనకంజలో ఉన్న మండలాల వారికి మందలించడం జరిగింది. జిల్లాలోని అన్ని చెరువులు, కాలువలను త్వరితగతిన బాగు చేయాలి. ప్రతి చెరువులోకి నీరు చేరేలా చెరువు పూడికతీత పనులు, ఫీడేర్ కాలువలు పునరుద్ధరణ పనులు ,మరియు చెక్ డ్యాం పూడికతీత పనులు కి పరిపాలన మంజూరు కాబడిన పనులు త్వరిత గతిన సకాలంలో పూర్తి చేయాలి,ఈ ప్రక్రియలో అధికారులు అందరూ ముఖ్యంగా ఇరిగేషన్ అధికారులు అందరినీ కలుపుకొని 'జలధార–జలహారతి' పనులు వేగవంతం చేయాలని అలాగే మొబైల్ యాప్‌ను వినియోగించాలని సూచించారు. ఉపాధి హామీ పథకం కింద కూలీల సంఖ్యను పెంచడమే లక్ష్యంగా ఎంపీడీఓలు , ఏపీఓలు పనిచేయాలని ఆదేశించారు. నిర్దేశించిన లక్ష్యాలను చేరుకోవడంలో నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ప్రతి పంచాయతీలో పనులు జరిగేలా చూడాలని, పని ప్రదేశాల్లో కూలీలకు అవసరమైన నీడ, తాగునీరు మరియు మెడికల్ కిట్లను తప్పనిసరిగా అందుబాటులో ఉంచాలని స్పష్టం చేశారు.నిర్దేశించిన టార్గెట్ మేరకు ప్రతి ఒక్కరికీ ఉపాధి పనులు కల్పించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమం లో డిడబ్ల్యుఎంఏ పిడి విజయప్రసాద్ ప్రసాద్, నీటిపారుదల అధికారులు పాల్గొన్నారు.

## కదిరి మున్సిపాలిటీ ప్రత్యేక అధికారిగా బాధ్యతలు స్వీకరించిన జాయింట్ కలెక్టర్ ఎం.మౌర్య భరద్వాజ్



కదిరి, కదిలించే వార్త, మే 19:

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఉత్తర్వుల (G.O.Rt.No. 606) ప్రకారం శ్రీసత్యసాయి జిల్లా జాయింట్ కలెక్టర్ ఎమ్. మౌర్య భరద్వాజ్ మంగళవారం కదిరి పురపాలక సంఘం ప్రత్యేక అధికారిగా అదనపు బాధ్యతలు స్వీకరించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... మున్సిపాలిటీ పరిధిలో పారిశుద్ధ్యం, తాగునీటి సరఫరా, వీధిదీపాలు వంటి మౌలిక వసతులకు ఎలాంటి ఆటంకం కలగకుండా నిరంతరం పర్యవేక్షిస్తామని హామీ ఇచ్చారు. ప్రజల సమస్యలను త్వరితగతిన పరిష్కరించేందుకు తగిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. కదిరి పట్టణాభివృద్ధి, పరిశుభ్రత కోసం ప్రజలందరూ మున్సిపల్ యంత్రాంగానికి సహకరించాలని ప్రత్యేక అధికారి కోరారు.

Printed, Published, Owend by Neeruganti Shashikala& Printed at Sreenivasa Offset Printers D.No 12-73-A, Sai Nagar, Anantapur (Dt)APTEL/RNI NO/2021/81405 & Published at D. NO. 12-73-A, Sai Nagar. Anantapur . ANANTAPUR (Dt).(A.P) Editior Neeruganti Shashikala Cell : 6303427710